

## మూడు రాజధానుల పేరుతో
# మూడు ముక్కలాట
వైకాపా ప్రభుత్వానికి చరమగీతం పాడండి
టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్

**మూడు రాజధానుల పేరిట ఆంధ్ర ప్రదేశ్‌ను మూడు ముక్కలాట ఆడిన జగన్ సర్కారుకు చరమగీతం పాడడానికి ప్రజలు సిద్ధం కావాలని కార్యకర్తలకు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పిలుపు నిచ్చారు. గురువారం మడకశిర నగర పంచాయతీ పరిధిలోని చీపులేటి గ్రామ సమీపంలో శంఖారావం సభ నియోజక వర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టర్ సునీల్ కుమార్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా బహిరంగ సభలో నారా లోకేష్ మాట్లాడుతూ ఐదు సంవత్స రాలుగా రాష్ట్రాన్ని పరిపాలన సాగిస్తు వచ్చిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం ,ప్రజలను ఆ రాచపాలనతో పట్టిపీడి స్తోందని ఆ ప్రభుత్వాన్ని సాగనంపడానికి ప్రజలు సిద్ధం కావాలని మరోమారు పిలుపు నిచ్చారు.**

మడకశిర మేజర్ న్యూస్

గత 2019 లో పాలిచ్చే ఆవును కాదని దున్నపో తుకు పట్టం కట్టారని భావోద్వేగంతో పేర్కొన్నారు. బటన్ నొక్కితే డబ్బులు పడుతున్నాయని మహిళలు ఆనందం చెందుతుంటే మరోప్రక్క మళ్లీ రెడ్ బటన్ నొక్కి అందులో 90% నిధులను తన ఖాతాల్లోకి మళ్లించు కుంటున్నారని ఆరోపించారు.వైకాపా ప్రభుత్వంలో రౌడీయిజం చేసిన వారిని అధికారం చేపట్టిన తొలి 40 రోజుల్లో తిరిగి వారికి గుణపాఠం నేర్పిస్తామని కార్యకర్తలకు భరోసా ఇచ్చారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే 20 లక్షల ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఉద్యోగం వచ్చేవరకు నిరుద్యోగులకు నెలకు 3000 రూపాయలు నిరుద్యోగ భృతి చెల్లిస్తామని, రైతులకు 25 వేల రూపాయలు ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందిస్తామని పేర్కొన్నారు. మహిళలకు మూడు గ్యాస్ సిలిండర్లు, ఆర్టీసీ బస్సులో ఉచిత ప్రయాణం కల్పిస్తామన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే బీసీ సబ్ ప్లాన్ ఏర్పాటుచేసి అందుకు అవసరమైన ఐదు లక్షల కోట్ల నిధులను కూడా కేటాయించడం జరుగు తుందని ఆయన పేర్కొన్నారు. అంతేకాకుండా శాశ్వతంగా బిసి కుల ధృవీకరణ పత్రాలు అందించడం జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతపురం జిల్లాకు పరిశ్రమలు తెచ్చి వేలాది మందికి ఉపాధి కల్పించిన ఘనత తెలుగుదేశం ప్రభుత్వానికి చెందుతుందని ఆయన అన్నారు. మడకశిర నియోజకవర్గంలో వక్క మార్కెట్ ఏర్పాటు చేస్తామని, పిల్ల కాలువలు ఏర్పాటు చేసి చెరువులకు నీరు అందిస్తామని

02

17 వసంతంలోకి
నేటి దినపత్రిక
సూర్య
అనంతపురం | శ్రీ సత్యసాయి
శుక్రవారం | 08 మార్చి 2024 | పేజీలు 16

## అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో
# నియోజకవర్గానికి కృష్ణాజలాలు

- కళ్యాణదుర్గంలోని 114 చెరువులకు నీరు అందించడమే లక్ష్యం
- టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు హామీ
- క్షేత్రస్థాయిలో ప్రచారాన్ని ప్రారంభించిన సురేంద్రబాబు
- తొలిరోజు అనూహ్య స్పందన.. సీబాయిలో పూలవర్షంతో స్వాగతం

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :**

అధికారంలో కి వచ్చిన రెండున్నరేళ్ల లోపు కళ్యాణ దుర్గం నియోజకవర్గానికి కృష్ణా జలాలు తీసుకొస్తానని కళ్యాణదుర్గం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు తెలిపారు. నియోజకవర్గంలో ఆయన తొలిసారిగా క్షేత్రస్థాయి ప్రచారాన్ని ప్రారంభించారు. కళ్యాణదుర్గం మండలం సీబాయి గ్రామం నుంచి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుట్టారు.



గ్రామానికి వచ్చిన సురేంద్ర బాబుకు నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు ఘన స్వాగతం పలికారు. బానసంచా కాలుస్తూ అడుగడుగున పూలవర్షం కురిపిస్తూ అభిమానులు చాటుకున్నారు. ముందుగా ఆయన గ్రామ దేవతలకు పూజలు నిర్వహించి పార్టీ కార్యకర్త లు నాయకుల మధ్య జండా ఊపి ప్రచారాన్ని ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు కూడా పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ బాబు సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ ముందుకు సాగారు. మేనిఫెస్టోలో

మిగతా 2లో



## పదవ తరగతి పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో
# మౌలిక వసతులు కల్పించాలి
### అఖిల భారత విద్యార్థి సమైక్య



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** ఈ నెల 18వ తేదీన రాష్ట్రవ్యాప్తంగా పదవ తరగతి పరీక్షలు జరుగుతున్న సందర్భంగా బెళుగుప్ప మండలం పబ్లిక్ పరీక్ష కేంద్రాలలో మౌలిక వసతులు కల్పించాలని అఖిల భారత విద్యార్థి సమైక్య ఆధ్వర్యంలో మండల విద్యాధికారి మల్లారెడ్డికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యవర్గ సభ్యుడు చందు, రాజేష్ మాట్లాడుతూ పదవ తరగతి పబ్లిక్ పరీక్షల దగ్గరకు వస్తుండడంతో మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, శ్రీనివాస విద్యానికేతన్, ప్రభుత్వ కళాశాలలో పబ్లిక్ పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగింది. కావున విద్యార్థులకు తాగునీటి సదుపాయం మరియు మరుగుదొడ్ల సదుపాయం తరగతి గదులలో లైట్లు ఫ్యాన్లు ఉండేలా కనీస సౌకర్యాలు కల్పించే విధంగా చొరవ తీసుకోవాలని కోరుచున్నాము. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షలు రాస్తున్న విద్యార్థులకు అఖిల భారత విద్యార్థి సమైక్య విద్యార్థి సంఘం తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## సాయి విజ్ఞాన్ పాఠశాలలో ఘనంగా మహిళా దినోత్సవం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నగరంలోని మూడవ రోడ్డులో ఉన్న సాయి విజ్ఞాన్ పాఠశాలలో సాయి విజ్ఞాన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్లు ఎంపీ శ్రీనివాస్, సీ కరుణాకర్ బాబు, ప్రిన్సిపల్ లావణ్య రామ్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల మాతృమూర్తులు పాల్గొన్నారు. తొలుత మహిళ ఉపాధ్యాయులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మహిళ యొక్క గొప్పతనాన్ని డైరెక్టర్లు వివరించారు. ఓర్పు, ఔదార్యానికి, సృష్టికి మూలం మహిళ అన్నారు. తమ పిల్లలను సోషల్ మీడియాకు దూరంగా ఉంచాలని, ఈ మీడియా వల్ల విలువైన సమయం వృధా అవుతుందని తెలిపారు. తల్లిదండ్రులు తల్లిదండ్రులు కూడా తమ సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా మహిళలకు ఆటలు పోటీలు, మ్యూజికల్స్ చైర్స్, సృజనాత్మకతతో కూడిన పోటీలు నిర్వహించి గెలుపొందిన మహిళలకు బహుమతులు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేసి మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

## ఆరవ తరగతి అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోండి ప్రిన్సిపాల్ సర్వేశ్వరి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఆరవ తరగతి అడ్మిషన్లకు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ సర్వేశ్వరి తెలిపారు ఆమె మాట్లాడుతూ రామగిరి మండలంలోని ఆదర్శ పాఠశాలలో 2024 -2025 సంవత్సరానికి ఆరవ తరగతిలో ప్రవేశం కోరే విద్యార్థులు ఓసి, బీసీలు రూ. 150, ఎస్సీ ఎస్టీ విద్యార్థులు దరఖాస్తు రుసుము చెల్లించి ఈనెల 31వ తేదీ లోపు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలని ఆమె తెలిపారు అలాగే ఏప్రిల్ 21వ తేదీన ప్రవేశ పరీక్షల్లో మార్కులు రిజర్వేషన్ల ఆధారంగా సీట్లు కేటాయించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

## సచివాలయ డిజిటల్ అసిస్టెంట్లకు సమీక్ష సమావేశం



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** డివిజినల్ డెవలప్మెంట్ ఆఫీసర్ కళ్యాణదుర్గం వారి ఆదేశం మేరకు గురువారం మధ్యాహ్నం బెలుగుప్ప ఎంపిడిఓ కార్యాలయం నందు మండలలోని అన్ని గ్రామ సచివాలయాలలో పనిచేయుచున్న డిజిటల్ అసిస్టెంట్లతో ముఖ్యమంత్రి లేఖల పంపిణీ కార్యక్రమం విధివిధానాలపై ఎంపీడీవో సుబ్బరాజు సమీక్ష సమావేశం నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో పరిపాలన అధికారి దామోదరయ్య, టైపిస్టు పృథ్వి, డిజిటల్ అసిస్టెంట్లు జీవన్ కృష్ణ, సంజీవ రాయుడు, మురళి, హారిక, విమల, ఝాన్సీ, చంద్ర మోహన్ రాజ్, ఉపేంద్ర, రవికుమార్, అక్రమ్‌బాష, గంగేశ్వర్, రాజేష్, రాధా, జగదీశ్వర్ నాయక్ పాల్గొనడం జరిగింది.

## నేడు ఘనంగా శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణోత్సవం

**గుంతకల్లు అర్బన్, మేజర్ న్యూస్ :** నేడు మహాశివరాత్రి సందర్భంగా స్థానిక గుంతకల్లు శాంతి నగర్లో వెలసిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి దేవాలయంలో స్వామివారి కళ్యాణోత్సవం రాత్రి 10గంటల నుండి ప్రారంభం అగును. మహాశివరాత్రి సందర్భంగా పరమశివునికి పాలాభిషేకం ఉంటుంది, కావున గుంతకల్లు పట్టణ మరియు గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న విశ్వబ్రాహ్మణ పెద్దలు సోదర, సోదరీమణులు అందరూ తప్పక పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గుంతకల్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు కే సంపత్ కుమార్ ఆచారి, మరియు గుంతకల్లు మండల విశ్వబ్రాహ్మణ సంఘం కార్యదర్శి కె ఆదినారాయణ ఆచారి, సంఘ పెద్దలు కార్యవర్గ సభ్యులు కోరారు.





# సవాళ్లను ఎదుర్కొనేందుకు మహిళలు సిద్ధంగా ఉండాలి
### అంతర్జాతీయ మహిళా దినోత్సవంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి



**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** అనంతపురం కలెక్టరేట్లోని రెవెన్యూ భవనంలో గురువారం ఏపీజేఏసీ, అమరావతి మహిళా విభాగం ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళ కంటూ ఒకరోజు కేటాయించడం జరిగిందని, మహిళ అయినా ఉద్యోగం, కుటుంబం, పిల్లలు ఏం చేస్తుంటారు అనేది మెదడులో రన్ అవుతూ ఉంటుందన్నారు. కుటుంబంలో మహిళకు తల్లి సహకారం అవసరమన్నారు. మహిళల అభివృద్ధికి సాధికారత అవసరమని, ప్రతి ఒక్క మహిళ చక్కగా చదువుకోవాలన్నారు. విద్య అనేది స్వేచ్ఛ ఇస్తుందని, ఆడపిల్లలను ఉన్నత చదువులు చదివించాలన్నారు. మహిళ ఆర్థికంగా స్వతంత్రంగా ఉండాలని, ఇందుకోసం కష్టపడి పని చేయాలన్నారు. మహిళలకు కుటుంబం కూడా ఎంతో ముఖ్యమని, వారు అభివృద్ధి చెందేందుకు భర్త, కుటుంబ సభ్యుల సహకారం అవసరమని, కుటుంబంతో ఎక్కువ సమయం గడిపేందుకు సమయం కేటాయించాలన్నారు. ఉద్యోగం చేస్తున్న మహిళలకు చాలా సవాళ్లు ఎదురవుతాయని, అందుకు మహిళలు సిద్ధంగా ఉండాలని, చాలా బలంగా నిలబడాలన్నారు. పిల్లలు, కుటుంబం, పని ఒత్తిడి పరిస్థితులను ధైర్యంగా ఎదుర్కోవాలని, ప్రతిరోజు కొత్త అంశాలు నేర్చుకోవాల్సి వస్తుందని, అందరితో కలిసిమెలిసి ఉంటూ ముందుకు వెళ్లాలన్నారు. మహిళలు సంతోషంగా ఆరోగ్యంగా ఉండాలని, వారి కోసం కొంత సమయం కేటాయించుకోవాలని, వారి లక్ష్యాలను సాధించుకునేందుకు భగవంతుడు శక్తిని ప్రసాదించాలని కోరుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో కూడా బాల్యవివాహాలు జరుగుతున్నాయని, మహిళా అధికారులు ప్రతి ఒక్కరూ బాల్యవివాహాల నివారణకు కృషి చేయాలన్నారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో సమావేశాలు నిర్వహించి బాల్యవివాహాల నివారణ అంశంపై చర్చించాలని, బాల్య వివాహాలు జరగకుండా అరికట్టాలన్నారు. బాలికలందరినీ ఉన్నతంగా చదివించాలని సూచించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ జిల్లా కలెక్టర్ కి వెంకటేశ్వర స్వామి విగ్రహాన్ని బహుకరించారు. చిన్నారుల సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, మెప్మా పిడి వేణుగోపాల్ రెడ్డి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఎల్డివో ఓబులమ్మ, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, జిల్లా ఉపాధి కల్పనాధికారి కళ్యాణి, అమరావతి ఏపీజెఏసి ఉమెన్ వింగ్ చైర్పర్సన్ సురేఖరావు, జనరల్ సెక్రెటరీ కృష్ణవేణి, ట్రెజరర్ నీరజాక్షి, అమరావతి ఏపీజెఏసి మెన్స్ వింగ్ చైర్ పర్సన్ దివాకర్ రావు, జనరల్ సెక్రెటరీ పిఎస్ ఖాన్, కార్యవర్గ సభ్యులు, వివిధ శాఖల అధికారులు, మహిళలు పాల్గొన్నారు.

## ఆర్డిటి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం



**యాడికి, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని కమలపాడు చింతలపల్లి గ్రామాల్లో గురువారం ఆర్డిటి వారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. ఇందుకు ఆర్డిటి ఏటీఎం రామాంజనేయులు సిసి ఆంజనేయులు పాల్గొన్నారు. మహిళలేనిది సృష్టి లేదని ప్రతి మగ ఆడను సమానంగా చూడాలని అమ్మంటే కమ్మనైన ప్రేమని వారన్నారు. అనంతరం గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. తొలుత ఫాదర్ ఫెర్రర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## అన్ని రంగాల్లో మహిళలు ముందడుగు : స్టార్ పారడైజ్



**యాడికి, మేజర్ న్యూస్ :** అన్ని రంగాల్లో మహిళలు ఎంతో ముందడుగులో ఉన్నారని స్టార్ పారడైజ్ మేనేజ్మెంట్ అన్నారు. గురువారం మహిళ అంతర్జాతీయ దినోత్సవం సందర్భంగా వారు మహిళలంతా కలిసి కేక్ కట్ చేసి ఒకరికొకరు శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మహిళలు అన్ని రంగాల్లో వైద్యం వైమానికం సాఫ్ట్వేర్ వ్యాపారం వంటి రంగాల్లో ఎంతో ముందడుగులో ఉన్నారు. ఈ కార్యక్రమంలో అరుణ, జ్ఞానేశ్వరి, సుమలత, కృష్ణవేణి, లావణ్య తదితరులు ఉన్నారు.

## మూడు రాజధానుల పేరుతో
# మూడు ముక్కలాట

మొదటి పేజీ తరువాయి

ఈ ప్రాంతంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి ఉపాధి అవకాశాలు మెరుగు పరుస్తామని,అర్ధాంతరంగా ఆగిపోయిన గురుకుల పాఠశాలను పూర్తి చేస్తామని, పట్టు రైతులను ఆదుకుంటామని ఆయన హామీ ఇచ్చారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ తిప్పే స్వామి పై తీవ్రంగా విరుచుకు బడ్డారు. సొంత కార్యకర్తలకు కూడా అంగన్వాడీ పోస్టులు ఇవ్వకుండా అమ్ముకున్న ఘనత ఈ ఎమ్మెల్యేకు దక్కుతుందని ఆయన ఆరోపించారు.

ఎన్నికలు జరగడానికి కేవలం 42 రోజులు గడువు ఉందని కావున పది రోజుల్లో క్లస్టర్ వారి ఇన్చార్జులు ప్రతి ఇంటికి వెళ్లి తెలుగుదేశం మేనిఫెస్టోను తెలియజేస్తూ పార్టీ విజయానికి నాంది పలకాలని ఆయన కోరారు. పనిచేసిన వారికి గుర్తించి పదవులు కట్టబెట్టడం జరుగుతుందని ఆయన కార్యకర్తలకు సూచించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు పార్థసారథి జనసేన అధ్యక్షుడు వరుణ్ ,మాజీ ఎమ్మెల్యే ఈరన్న, స్థానిక జనసేన అధ్యక్షుడు రంగస్వామి, ఎమ్మెల్సీ భూమిరెడ్డి రామ్ గోపాల్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త మృతికి సంతాపం వ్యక్తం చేసిన నాయకులు



**యాడికి, మేజర్ న్యూస్ :** యాడికి మండల కేంద్రంలోని సీనియర్ కార్యకర్త ఏ వన్ టీ స్టాల్ యజమాని అల్లా బకాష్ గురువారం తెల్లవారుజామున మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో కాలు విరిగి మంచానికి పరిమితం కావడం గురువారం మృతి చెందిన విషయం తెలుసుకోవడంతో మాజీ ఎంపీపీ రంగయ్య, మండల కన్వీనర్ రుద్రం నాయుడు, దడియాల ఆదినారాయణ, చంద్రశేఖర్ రెడ్డి, మౌలాలితో పాటు పలువురు టిడిపి కార్యకర్తలు పాల్గొని సంతాపం వ్యక్తం చేశారు. టిడిపిలో చురుకుగా పాల్గొని కార్యకర్తల్లో ఉత్సాహం నింపిన వాడని వారన్నారు.



# అధికారంలోకి వచ్చిన రెండున్నరేళ్లలో నియోజకవర్గానికి కృష్ణాజలాలు

మొదటి పేజీ తరువాయి

ఉన్న పథకాలను వివరించారు. కొన్నిచోట్ల గ్రామస్తులు సమస్యలను తెలిపారు. ముఖ్యం గా ఇంటి సమస్యలను ఎక్కువగా సురేంద్రబాబు దృష్టికి తీసుకువచ్చారు మరోవైపు అనారోగ్య సమస్యలు, వికల త్వం ఉన్నవారు సాయం కోరారు. దీనిపై ఆయన వెంటనే స్పందిస్తూ తగిన వైద్యం అందించేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు మాట్లాడుతూ తొలిరోజు ప్రచారానికి అనూహ్యస్పందన వచ్చిందని అన్నిచోట్ల ప్రజలు తెలుగుదేశం పార్టీపై అభిమానం చాటినట్లు వివరించారు. ప్రజాభిమానం చూస్తుంటే తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధిస్తుందన్న నమ్మకం కలిగిం దన్నారు. నియోజకవర్గంలోని 114 చెరువులకు రెండున్నరేళ్లలో కృష్ణాజలాలను మళ్లించడానికి కృషిచేసి తన ప్రధానమైన హామీని నెరవేర్చుకుం టానని తెలిపారు. తెలుగుదేశం , జనసేన ఉమ్మడి మేనిఫెస్టో 100% అమలు చేస్తూ నియోజకవర్గంలో తాను కూడా సొంతంగా నియోజకవర్గానికి ఒక మేనిఫెస్టోని తయారు చేసి ప్రజల ముందుకు తీసుకెళ్తానని అన్నారు. ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చి మళ్లీ ఎన్నికలకు వెళ్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం మండలానికి చెందిన టిడిపి నాయకులు, కార్యకర్తలు, జనసైనికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అరాచక మంత్రి మాకు వద్దు - టిడిపి శ్రేణులు నిరసన



గుత్తి, మేజర్ న్యూస్ : వైసీపీలో మంత్రి గా కొనసాగి ఎన్నో అరాచకాలు పేకాట స్థావరం నడిపించిన మంత్రి గుమ్మనూరు జయరాం మాకు వద్దని గుంతకల్లు నుంచి పోటీ చేస్తారని తెలపడాన్ని వ్యతిరేకిస్తూ భారీ నిరసన ర్యాలీ చేపట్టారు. గురువారం గుత్తి పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి రాజీవ్ సర్కిల్ మీదుగా పేకాట గుమ్మనూరు మాకొద్దు జితేంద్ర గౌడ్ ముద్దు అనే నినాదాలతో టిడిపి నేతలు పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా టిడిపి నేతలు మాట్లాడుతూ గుమ్మనూరు జయరాం టిడిపిలో చేరడం సంతోషమే కానీ గుంతకల్లు నుండి పోటీ చేయడాన్ని పూర్తిగా వ్యతిరేకిస్తున్నామన్నారు. పక్క జిల్లాలో పనికిరాని చెత్త అనంతపురం జిల్లా గుంతకల్లులో పనికొస్తుందా అదేవిధంగా పేకాట, లిక్కర్ భూధందాలతో పెట్రేగిపోతున్న మాజీ మంత్రి గుమ్మనూరు జయరాం గుంతకల్లు నుంచి పోటీ చేస్తా నానడం సమంజసం కాదన్నారు. గుమ్మనూరు జయరాం గుంతకల్ నుంచి పోటీ చేస్తే కార్యకర్తలందరం ఏకమై తప్పకుండా ఓడిస్తామని హెచ్చరించారు అంతేకాకుండా ఈ నెల 11న గుంతకల్లు జరిగే శంఖారావం సభలోపు గుంతకల్లు టిడిపి అభ్యర్థిగా జితేంద్ర గౌడ్ ను ప్రకటించాలని అలా ప్రకటించని పక్షంలో గుంతకల్లు నియోజక వర్గం లోని టిడిపి కార్యకర్తలందరూ సభను బహిష్కరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి సీనియర్ నాయకులు దిల్కాశీనా జిలాన్ మండల పట్టణ కన్వీనర్ బర్ధివలి రవిశంకర్ గౌడ్, శ్రీనివాస్ యాధవ్, రైతు సంఘం నాయకులు లక్ష్మీ నారాయణ, గోవర్ధన్ గౌడ్. పల్లాసాంబశివ యాధవ్, సుధీర్ గౌడ్‌తో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పండుగ వాతావరణంలో వంద పడకల ఆసుపత్రి ప్రారంభోత్సవం



తాడిపత్రి పట్టణ ప్రజల ఆకాంక్ష నెరవేరింది - ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి పట్టణంలో పండుగ వాతావరణంలో వంద పడకల ఆసుపత్రిని ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి గురువారం ప్రారంభించారు. ముందుగా ఆయన వైయస్సార్ సర్కిల్ కు చేరుకుని అక్కడ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల సమర్పించి ఘనంగా నివాళులర్పించారు. వైయస్సార్ సర్కిల్ నుంచి ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మరియు వైసీపీ నాయకులు, కార్యకర్తలు తో కలిసి ర్యాలీగా వంద పడకల ఆసుపత్రి వద్దకు చేరుకున్నారు.అక్కడ పండుగ వాతావరణం లో వంద పడకల ఆస్పత్రిని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వంద పడకల ఆసుపత్రి ప్రారంభించడం ఎంతో ఆనందంగా ఉంది అన్నారు. వంద పడకల ఆసుపత్రి పట్టణ ప్రజలకు గతంలో కలగానే మిగిలిపోయింది అన్నారు. తాడపత్రి నియోజకవర్గంలో వైఎస్ఆర్సిపి జెండా ఎగిరిన తర్వాత నే ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి చలవతో వంద పడకల ఆసుపత్రి నిర్మాణం సాధ్యమైంది అన్నారు. ఆస్పత్రి నిర్మాణం మొదలు పెట్టినప్పటి నుంచి ఎన్నో అడ్డంకులు ఎదుర్కోవడం జరిగిందన్నారు.ప్రతిరోజు కూడా ఎన్నో అడ్డంకులు ఎదురైనా అని అన్నారు. గత మూడు నెలల నుంచి కాంట్రాక్టర్లను భయపడి ఇస్తూ ఒక దినచర్యగా జేసీ ప్రభాకర్ రెడ్డి పెట్టుకోవడం జరిగిందన్నారు.తాడిపత్రి ప్రాంతంలో ఎక్కడ అభివృద్ధి జరిగినా జరగకుండా ఆపడానికి జెసి కృషి చేస్తారన్నారు.అలాగే నాడు నేడు కింద జూనియర్ కళాశాల కాంపౌండ్ వాల్ నిర్మాణం, ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, ఆర్టీవో ఆఫీస్ నిర్మాణం ఇలా ప్రతి విషయంలో కోర్టు నుంచి స్టేట్ తెచ్చి నిలిపివేశారన్నారు.జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాతనే సంక్షేమం ఒకవైపు అభివృద్ధి ఒకవైపు జరుగుతుందన్నారు. కుల మతాలు తేడా లేకుండా వర్గ భేదాలకు తేడా లేకుండా పథకాలు ప్రజలకు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర కార్యదర్శి కొనుగుల రమేష్ రెడ్డి, వైఎస్ఆర్సిపి రాష్ట్ర మైనార్టీ నాయకులు హీరాపురం ఫయాజ్ భాష, సివిఆర్టి ఆలయ చైర్మన్ కంది గోపాల మురళీ ప్రసాద్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు పైల నరసింహయ్య, రాష్ట్ర విద్యార్థి విభాగ అధికార ప్రతినిధి గంగులకుంట కేశవరెడ్డి మరియు వైసీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అక్కచెల్లెమ్మల ఆర్థిక అభివృద్ధికి చేయూత

**జిల్లాలో వైఎస్సార్ చేయూత పథకం కింద 1,20,347 మంది అక్కచెల్లెమ్మలకి రూ.225.65 కోట్ల లబ్ధి**

**జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి**



అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్: అనకాపల్లి జిల్లా కశింకోట మండలం పిసినికాడ నుంచి గురువారం ఇచ్చిన మాట నెరవేరుస్తూ ప్రభుత్వం అందించిన తోడ్పాటుతో అభివృద్ధి పథంలో దూసుకెళ్తున్న అక్కచెల్లెమ్మలకి వరుసగా నాలుగో ఏడాది.. వైఎస్సార్ చేయూత కింద రాష్ట్రవ్యాప్తంగా 26,98,931 మందికి రూ.5,060.49 కోట్ల ఆర్థిక సహాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేసే కార్యక్రమంలో రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి పాల్గొన్నారు.అనంతపురం కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, ఆర్టీసీ జోనల్ చైర్ పర్సన్ మంజుల, ఎడిసిసి బ్యాంక్ చైర్ పర్సన్ లిఖిత, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఉమాదేవి, డీఆర్డీఏ పిడి నరసింహా రెడ్డి, మెప్మా పిడి నరసింహారెడ్డి, మహిళా లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో వరుసగా నాలుగో ఏడాది వైఎస్సార్ చేయూత పథకం కింద 1,20,347 మంది అక్కచెల్లెమ్మలకి రూ.225.651 కోట్ల లబ్ధి కలగడం జరిగిందని పేర్కొన్నారు. 45 నుంచి 60 ఏళ్ల మధ్య వయస్సు గల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ అక్కచెల్లెమ్మలకు వైఎస్సార్ చేయూత పథకం కింద ఏటా రూ.18,750 చొప్పున క్రమం తప్పకుండా ప్రభుత్వం ఆర్థిక సహాయం అందించడం జరుగుతోందన్నారు. వరుసగా నాలుగేళ్లలో అక్కచెల్లెమ్మలకు ఒక్కొక్కరికి మొత్తం 75 వేల రూపాయల ఆర్థిక సహాయం అందించడంతోపాటు వారికి జీవనోపాధి మార్గాలను సైతం చూపిస్తూ ప్రభుత్వం అండగా నిలబడుతోందన్నారు. వైఎస్సార్ చేయూత ద్వారా లబ్ధి పొందే డబ్బును ఉపయోగించుకోవడంలో అక్కచెల్లెమ్మలకు పూర్తి స్వేచ్ఛ ఇస్తూ చిన్న, మధ్యతరహా వ్యాపారాలను నడుపుకోవడానికి, మరే ఇతర అవసరాలకు లేదా జీవనోపాధి కార్యక్రమాలకు ఉపయోగించుకునేందుకు వారికి వెసులుబాటు కల్పించడం జరిగిందన్నారు. మార్చి 7వ తేదీ నుంచి 14 రోజుల పాటు పండగ వాతావరణంలో వైఎస్సార్ చేయూత కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని మహిళలు ఆర్థికంగా ఎదగాలని సూచించారు. అనంతరం లబ్ధిదారులకు రూ.225.651 కోట్ల మెగా చెక్ ను జిల్లా కలెక్టర్, తదితరులు అందించారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు తమ అభిప్రాయాలను తెలియజేశారు.చాలా సంతోషంగా ఉంది. బిమాధవి, వైఎస్సార్ చేయూత పథకం లబ్ధిదారురాలు, కొడిమి గ్రామం, అనంతపురం రూరల్ (జిల్లా) నేను బీసీ మహిళను. నాకు వైఎస్సార్ చేయూత పథకం కింద మొదటిసారి రూ.18,750 లబ్ధి కలిగింది. నేను ఆవులు పెట్టుకుని జీవనోపాధి పొందుతున్నాను. ప్రభుత్వం అందించిన ఆర్థిక సహాయాన్ని ఆవులు కొనుగోలుకు ఉపయోగించుకుంటాను. మా అబ్బాయికి అమ్మఒడి వచ్చింది, నాకు ఇంటి స్థలం ఇచ్చారు. మాలాంటి పేద మహిళలకు రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అన్ని విధాలా అండగా నిలుస్తున్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కి కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రసన్నాయపల్లి ఘటనపై కేసు నమోదు

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : ప్రసన్నయపల్లి గ్రామంలో బుధవారం రాత్రి జరిగిన సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసినట్లు రూరల్ డిఎస్పి శివారెడ్డి తెలియజేశారు. జై భీమ్ పార్టీ వారు ఇచ్చిన ఫిర్యాదు మేరకు రాప్తాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ఈ కేసుకు సంబంధించి విచారణ చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

## వీధిలైట్లు ఏర్పాటుచేసిన వైఎస్ఆర్సిపి నాయకులు

**- విష్ణు మోహన్ రెడ్డి, హరీష్ వర్ధన్ రెడ్డి**



తాడిపత్రి మేజర్ న్యూస్: తాడిపత్రి రూరల్ పరిధిలోని చుక్కలూరు గ్రామంలో కాలనీలో వీధిలైట్లు లేక ప్రజలు రాత్రి వేళలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు మాజీ సర్పంచ్ వైఎస్ఆర్ సీపీ నాయకులు కంచం విష్ణు మోహన్ రెడ్డి, గ్రామ ఇన్చార్ హరీష్ రెడ్డి దృష్టికి రావడంతో ప్రజా సమస్య పరిష్కారం కోసం బుధవారం వీధిలైట్లు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించారు. సమస్య పరిష్కారం కావడంతో కాలనీలో వెలుగు రావడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

## ఖరీఫ్ ఇన్పుట్ సబ్సిడీ విడుదల

విడపనకల్లు, మేజర్ న్యూస్ : విడపనకల్లు మండలంలోని ఖరీఫ్ - 2023 సంవత్సరంలో వర్షాభావ, కరువుతో దెబ్బతిన్న వేరుశనగ, కంది మరియు ఆముదం పంటలకు పంట నష్ట పరిహారాన్ని (ఇన్ పుట్ సబ్సిడీ)



ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా విడుదల చేశారు. ఖరీఫ్ - 2023 సీజన్‌లో మన మండలం లోని పంట వేసి నష్ట పోయిన ఎకరములు వేరు శనగ -767, కంది - 1947 ఆముదం - 165 ఇతర పంటలు ( పత్తి, జొన్న, ఉలవ, పెసలు-280 ఎకరాస్ మొత్తం 3955.96 ఎకరాలగాను 3759 మంది రైతులుకు గాను 3,3625617.5 రూపాయల నష్ట పరిహారాన్ని బుధవారం ముఖ్యమంత్రి వై.యస్ జగన్ మోహన్ రెడ్డి విడుదల చేశారని మండల వ్యవసాయ అధికారి పెన్నయ్య తెలిపారు. ఈ సందర్భంగా ఖరీఫ్ పంటలకు మిచంగ్ తుఫాన్ వల్ల నష్టపోయిన రైతన్నలకు 2023-24 సంవత్సరం గాను ఇన్పుట్ సబ్సిడీ వేసినందుకు గురువారం సియం వైఎస్ జగన్మోహన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది. అలాగే అయన చిత్రపటానికి పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ నాయకులు దేశాయి చంద్రనాథ్, సుంకన్న, నాగరాజు, రైతున్నలు పాల్గోన్నారు.

### 9న రాయదుర్గంలో

# భారీ బహిరంగ సభ

**హాజరుకానున్న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి**

**పదివేల మందితో భారీ బహిరంగ సభ ..**



అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ : ఈనెల 9వ తేదీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి రాయదుర్గం లోని కార్యకర్త సమావేశానికి విచ్చేస్తున్న సందర్భంగా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాయదుర్గం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త మెట్టు గోవిందరెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య తెలిపారు. రాయదుర్గం లోని వైసిపి అభ్యర్థి మెట్టు గోవిందా రెడ్డి నివాసం గురువారం ఏర్పాటుచేసిన విలేకరి సమావేశం ఆయన మాట్లాడారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం రాష్ట్రంలో సామాజిక న్యాయంతో అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అందించిందని తెలిపారు. ఈనెల తొమ్మిదిన ఈనెల 9న రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి నేతృత్వంలో కార్యకర్తల సమావేశాన్ని నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమానికి వేల సంఖ్యలో కార్యకర్తలు, అభిమానులు హాజరవుతారని ఆయన తెలియజేశారు. ఏ ఇంటికి వెళ్లిన రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో తమకు బ్రహ్మరథం పడుతున్నారని తెలియజేశారు. ప్రజలలో వస్తున్న ఆదరణను చూసి ప్రతిపక్ష పార్టీలు కేవలం తమ ప్రభుత్వం పై అక్కస్సుతో ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు. 14 ఏళ్ల పాటు రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా వ్యవహరించిన చంద్రబాబు రాష్ట్రానికి ఏమి చేశారో రాష్ట్రంలోని ప్రతి ఒక్కరికి తెలుసని తెలియజేశారు. ఈ నెల 9న జరిగే కార్యకర్తల సమావేశంలో పదివేల మంది కార్యకర్తలతో నిర్వహించేందుకు పెద్ద ఎత్తున సన్నాహాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమాన్ని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన అభిమానులు కార్యకర్తలు పార్టీ శ్రేణులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

### 12న ఆర్ట్స్ కళాశాల

# ద్వితీయ గ్రాడ్యుయేషన్ డే

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:**

ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాల రెండవ గ్రాడ్యుయేషన్ దినోత్సవాన్ని ఈనెల 12వ తేదీన నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023లో డిగ్రీ పూర్తి చేసుకున్న సుమారు 400 మంది విద్యార్థులకు డిగ్రీ పట్టాలను అందజేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమానికి ఎస్కే యూనివర్సిటీ ఉపకులపతి ఆచార్య హుస్సేన్ రెడ్డి, కళాశాల విద్యాశాఖ కమిషనర్ పోలా భాస్కర్ అతిథులుగా హాజరవుతారని తెలిపారు. అదే రోజు గవర్నింగ్ బాడీ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు.

## తెలుగుదేశం పార్టీ కార్యకర్త కుటుంబాన్ని పరామర్శించిన యువ నేత



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం,శెట్టూరు మండలం అనుమపల్లి గ్రామంలో ఆత్మహత్య చేసుకున్న తెలుగుదేశం పార్టీ కార్యకర్త అశోక్ కుటుంబాన్ని పరామర్శించిన యువనేత అమిలినేని యశ్వంత్. తెలుగుదేశం పార్టీ అన్నివిధాలా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి కుటుంబానికి పూర్తి అండగా ఉంటామని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా భరోసా కల్పించారు.

## ఘనంగా శ్రీ యల్లమ్మ దేవి విగ్రహ ప్రతిష్ట

### వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట

### పాల్గొన్న ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి



**కనేకల్లు, మేజర్ న్యూస్ :** కణేకల్ మండలం గోపులపురం గ్రామంలో రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాయదుర్గం వైయస్ఆర్ సీపీ సమన్వయకర్త మెట్టు పాల్గొన్నారు. విశేష పూజలు నిర్వహించి, విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఘనంగా శ్రీ యల్లమ్మ దేవి నూతన విగ్రహ ప్రతిష్ట కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధలతో పెద్ద ఎత్తున భక్తులతో పాటు మెట్టు హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. గ్రామంలోని ఒక పండగ వాతావరణం నెలకొంది. ఆడపడుచులు పెద్ద ఎత్తున పూజలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులైనారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డిమాట్లాడుతూ వాల్మీకి మహర్షి రాసిన రామాయణం ప్రతి ఒక్కరి జీవితంలో ఒక భాగమైందని పేర్కొన్నారు. మనం ఎలా జీవించాలో నేర్పించిందన్నారు. కృషి ఉంటే మనుషులు రుషులవుతారని అని చెప్పినందుకు వాల్మీకి మహర్షి జీవితమే నిదర్శనమన్నారు. దీక్ష పట్టుదల స్పందన ద్వారా మహర్షిగా ఎదిగిన వాల్మీకి జీవితం అందరికీ ఆదర్శం అని అన్నారు. సీతారామ, లక్ష్మణ, ఆంజనేయులను పరిచయం చేసిన మహోన్నత వ్యక్తి, రామాయణం సృష్టికర్త వాల్మీకి మహర్షి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కణేకల్ మండల వైఎస్ఆర్ సీపీ సీనియర్లు కన్వీనర్ చిక్కన్న, కేశవరెడ్డి, మాజీ సర్పంచ్ బ్రహ్మయ్య, ఎర్రగుంట కేశవరెడ్డి, స్థానిక నాయకులు, వాల్మీకి సంఘం నాయకులు, సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

## కంబదూరు మండలంలో వైసీపీకి బిగ్ షాక్



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణ దుర్గం నియోజకవర్గం పరిధిలోని కంబదూరు మండలంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. మండలంలోని కదిరి దేవరపల్లిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నేత అయిన ప్రతాప్ రెడ్డి టిడిపిలో చేరారు. ప్రతాప్ రెడ్డి తో పాటు బోయ గంగాధర్ కూడా పార్టీలోకి చేరికతో పార్టీ బలోపేతం అయ్యింది.ఇద్దరు నాయకులకు కండువాలు వేసి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించిన సురేంద్రబాబు. పార్టీ కోసం ఎనలేని కృషి చేస్తానని ఆయన తెలియజేశారు. పార్టీ గెలుపే లక్ష్యంగా సురేంద్రబాబు నాయకత్వాన్ని బలపరుస్తున్నానని ఆయన స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సురేంద్రబాబు ప్రతాప్ రెడ్డి ఇంటికి వెళ్లి కార్యకర్తలతో ప్రత్యేకంగా ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. పార్టీకి అండగా నిలవాలని పిలుపునిచ్చారు.

## తెదేపాతోనే రాష్ట్ర అభివృద్ధి - పయ్యావుల విజయసింహా

**విడపనకల్లు, మేజర్ న్యూస్ :** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పయావుల విజయసింహ డోనేకల్ గ్రామంలో పర్యటించారు.



రాష్ట్రంలో చంద్రబాబు నాయుడు ముఖ్య మంత్రి అయితేనే రాష్ట్రం అభివృద్ధి చెందు తుందని టీడీపీ అభ్యర్థి పయ్యావుల కేశవ్ కుమారుడు విజయసింహ ఇంటింట ప్రచారం నిర్వహించారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటి తలుపు తడుతు ఓటర్స్ ని అప్యాంగ పలకరిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన సూపర్ సిక్స్ భవిష్యత్ గ్యారెంటీ మినీ మేనిఫెస్టో ఆరు అంశాలను ప్రజలకు వివరిస్తూ ఈ ఎలక్షన్ లో తెలుగుదేశం పార్టీకి సైకిల్ గుర్తు పై ఓటు వేసి ఉరవకొండ తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పయ్యావుల కేశవులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా ప్రతి గడపలోను ఆత్మీయ స్వాగతం లభించింది. ఈ కార్యక్రమంలో టిడిపి మండల నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మహిళా సాధికారతతోనే

# మహిళల ముందడుగు




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :**

ప్రతి సంవత్సరం అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8న జరుపుకుంటాము. 2024వ సంవత్సరం మార్చి 8వ తేదీ మహిళ అంతర్జాతీయ థీమ్ దేశ ఆర్థిక ప్రగతికి మహిళల ముందడుగే కీలకం. అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక కార్మిక ఉద్యమం నుంచి పుట్టుకొచ్చింది.ఎంతోమంది మహిళలు తమ హక్కుల కోసం పోరాటాలు చేశారు.ఆ పోరాటాల ఫలితమే అంతర్జాతీయ మహిళా దినోత్సవం. అంతర్జాతీయంగా మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం సాధికారత సామాజిక మార్పుపై అవగాహనతోపాటు వీటి సాధన కోసం ఉద్యమించాల్సిన కర్తవ్యాన్ని గుర్తు చేసుకునే రోజు. అన్ని రంగాలలో మహిళల పురోగతికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం అన్నది ఎంతో కీలకమైన అంశం. ఈ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి అనంతపురంలో మహిళా సాధికారత గురించి ఆసుపత్రి సిబ్బంది అందరికీ మార్చి 6వ తేదీన వ్యాసరచన పోటీ మరియు పోస్టర్ ప్రజెంటేషన్ పోటీలను నిర్వహించి ముఖ్య అతిథిగా విచ్చేసినటువంటి వైయస్సార్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ కే బాబ్జి మరియు ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్ మాణిక్యరావు మరియు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరెన్టెంట్ డాక్టర్ కె ఎస్ ఎస్ వెంకటేశ్వరరావు విజేతలకు బహుమతిని అందజేశారు. మహిళల అభ్యున్నతికి చిహ్నంగా మార్చి 7వ తేదీన ప్రభుత్వ ఆసుపత్రి ప్రభుత్వ వైద్య కళాశాల సిబ్బంది అందరూ ర్యాలీని గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ నుండి మొదలుపెట్టి హాస్పిటల్ ఎదురుగా మానవహారాన్ని చేసి గవర్నమెంట్ వైద్య కళాశాల వరకు ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ హేమలత డాక్టర్ పద్మజ డాక్టర్ సరళ డాక్టర్ ఇందిర డాక్టర్ లక్ష్మి డాక్టర్ పద్మశ్రీ డాక్టర్ సుచిత్ర డాక్టర్ రేణుక డాక్టర్ ప్రవీణ డాక్టర్ పార్వతి డాక్టర్ సునీత డాక్టర్ విజయ కుమారి డాక్టర్ నీలిమ డాక్టర్ రమాబాయి డాక్టర్ సుమనా గోపీచంద్ డాక్టర్ పద్మాబాయ్, నర్సింగ్ సూపరిండెంట్ రజిని, మంజుల, యశోద, నర్సింగ్ సిబ్బంది, మరియు పారామెడికల్ స్టాఫ్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## టిడిపి వైపు యువత నమ్మకం

### కళ్యాణదుర్గం నియోజకవర్గ టిడిపి అభ్యర్థి సురేంద్రబాబు ఆధ్వర్యంలో చేరికలు

### బ్రహ్మసముద్రం మండలానికి చెందిన పలువురు యువకులు టీడీపీలో చేరిక



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గంలో యువత తెలుగుదేశం పార్టీ వైపు పయనిస్తోంది. ముఖ్యంగా నియోజకవర్గానికి ఎమ్మెల్యే సురేంద్రబాబు వచ్చిన తర్వాత ఎక్కువ మంది పార్టీలోకి వచ్చేందుకు ఉత్సాహం చూపిస్తున్నారు. తాజాగా బ్రహ్మస ముద్రం మండలానికి చెందిన పలువురు యువకులు నియోజకవర్గ అభ్యర్థి సురేంద్రబాబు ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. బ్రహ్మసముద్రం మండలం యరడికెర గ్రామానికి చెందిన కొంతమంది యువకులు తెలుగుదేశం పార్టీలోకి చేరారు. సురేంద్రబాబు ఆధ్వర్యంలో నియోజక వర్గం అభివృద్ధి చెందుతుందన్న నమ్మకంతోనే తాము పార్టీలోకి చేరినట్లు వారు తెలిపారు. వారందరికీ సురేంద్రబాబు కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. పార్టీలోకి వచ్చిన ప్రతి ఒక్కరికి సముచిత స్థానం ఉంటుందని స్పష్టం చేశారు. ప్రతి ఒక్కరూ పార్టీ గెలుపు కోసం కష్టపడి పని చేయాలని సూచించారు. కళ్యాణదుర్గంలో టిడిపి విజయం, చంద్రబాబుని ముఖ్యమంత్రిని చేయడమే మన లక్ష్యం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలోకి చేరిన వారిలో వసంత్ కుమార్, యల్లం రాజు, ధనుంజయ, వంశీ, మల్లేష్, రవి తదితరులు ఉన్నారు.

## ప్రజాస్వామ్యంలో...

# నిజం గెలవాలి

### - నారా భువనేశ్వరి

- కార్యకర్తలకు అండగా ఉంటాం
- మృతుల కుటుంబాలకు పరామర్శ



**గుత్తి, మేజర్ న్యూస్ :** ప్రజాసామ్యంలో నిజం గేలావాలి, నిజమైన స్వాతంత్ర్యం కోసం పోరాటం చేసేందుకు ప్రతి ఒక్కరు సిద్దంగా ఉండాల అని నారా భువనేశ్వరి పిలుపునిచ్చారు. టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టు తో మనోవేదనకు మరణించిన వారి కుటుంబాలకు నారా భువనేశ్వరి గురువారం పరామర్శించారు. మండలంలోని దర్మపురం, బేతాపల్లి గ్రామాల్లో అంజినేయులు, జయమ్మ కుటుంబాలను పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు రూ.3లక్షల చెక్కును అందజేశారు. ఈ సందర్భంగా అయా గ్రామాల్లో అమే మాట్లాడుతూ చంద్రబాబు నాయుడును అక్రమంగా అరెస్టు చేసి జైల్లో పేట్టించారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు అరెస్టు తట్టుకోలేక చనిపోయిన వారి కుటుంబాలకు మనోధైర్యాన్ని ఇస్తూ బాదిత కుటుంబాలకు భరోసానిస్తూ నిజం గెలవాలి పేరుతో మందుకు వచ్చానన్నారు. చంద్రబాబు నాయుడు పాలనలో మహిళలకు పేద్దపీట వేశరన్నారు రాష్ట్రంలో ఏన్నో సంక్షేమ పథకాలు ప్రవేశ పేట్టి అభివృద్ధి కి తోడ్పాటును తెచ్చిన ఘనత చంద్రబాబుతోనే సాద్యం అన్నారు. రాబోయే ఎన్నికల్లో అభివృద్ధిని చూసి వేటు వేయాలని పేర్కొన్నారు.

కార్యకర్తలకు అండగా ఉంటాం : చంద్రబాబు నాయుడు అరెస్టు ను తట్టుకోలేక గుండేపోటుతో మరణించిన టిడిపి కార్యకర్తల కుటుంబాలకు అన్ని విధాలుగా అండగా ఉంటామని నారా భువనేశ్వరి భరోసానిచ్చారు. నిజం గెలవాలి నినాదంతో గురువారం మండలంలో బేతాపల్లి, దర్మపురం గ్రామంలో మరణించిన జయమ్మ, అంజినేయులు చిత్ర పటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం బాదిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. టీడీపీ పార్టీ తరుపున అన్ని విదాలుగా అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి కాలువ శ్రీనివాసులు, గుంతకల్లు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే టిడిపి ఇంచార్జ్ ఆర్ జితేంద్ర గౌడ్, పవన్ గౌడ్, అనిల్ కుమార్ గౌడ్, ధర్మ తేజ గౌడ్, హిమబిందు, టిడిపి మండల కన్వీనర్ బర్ధివలి, పట్టణ కన్వీనర్ రవిశంకర్ గౌడ్, టీడీపీ సీనియర్ నాయకులు దిల్కాశీనా, శ్రీకాంత్ చౌదరి, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ శ్రీనివాస్ యాధవ్, మాజీ యంపిపి వీరభద్రయ్య, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ చౌదరి, పల్లా సాంబ శివయాదవ్, గోవర్ధన్ గౌడ్, అగ్గి రాముడు, గోవిందుతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## క్రీడలలో రాణించడం గర్వకారణం

### జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్



**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** జాతీయ పోలీసు క్రీడలలో సిల్వర్ పతకం సాధించిన మహిళా కానిస్టేబుల్ దీపను అభినందించి జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ సత్కరించారు. మహారాష్ట్రలోని నాగపూర్ లో గత నెల 26 నుండి మార్చి 2 వరకు 72వ జాతీయ పోలీసు క్రీడలు జరిగాయి. యోగా విభాగంలో... అనంతపురం జిల్లా రూరల్ పోలీస్ స్టేషన్ మహిళా పోలీసు కానిస్టేబుల్ దీప విశాఖపట్నం దిశా పోలీస్ స్టేషన్ సి.ఐ కళ్యాణితో కలిసి రిథమిక పెయిర్ యోగాసనాల విభాగంలో పాల్గొన్నారు. రెండవ స్థానంలో నిలిచి సిల్వర్ పతకాలను కైవసం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ ను విజేత దీప కలిశారు. ఈసందర్భంగా ఎస్పీ అభినందించి సత్కరించారు. జాతీయ పోలీసు క్రీడలలో సిల్వర్ పతకం సాధించిన దీపకు పోలీసు శాఖ రూ.2 లక్షల నగదు రివార్డు మరియు రెండు ఇంక్రిమెంట్లు ప్రధానం చేయనుంది. ఈ కార్యక్రమంలో ఏ.ఆర్ అదనపు ఎస్పీ ఎస్ లక్ష్మినారాయణరెడ్డి, ఏ.ఆర్ డీఎస్పీ మునిరాజులు పాల్గొన్నారు.

# జన సైనికులపై పోలీసుల దురుసు ప్రవర్తన అప్రజాస్వామికం

**– జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇంచార్జ్ టి సి వరుణ్**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది జనసేన టిడిపి కూటమిని ఎదుర్కోలేక వైసిపి కక్ష సాధింపులకు పాల్పడుతోందని జనసేన జిల్లా అధ్యక్షులు, అర్బన్ నియోజకవర్గం ఇన్చార్జ్ టిసి వరుణ్ అన్నారు. మంగళగిరిలో జనసేన సిబ్బంది నివసించే అపార్ట్మెంట్లకు వెళ్లిన పోలీసులు భయభ్రాంతులకు గురి చేసే విధంగా రేపు అభిషేకం గదులను తనిఖీ చేయడం, ఏయే గదిలో ఎవరుంటారని విచారణ పేరిట దురుసుగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. పోలీసులు చట్టానికి లోబడి పని చేయాలి కానీ తాడేపల్లి ప్యాలెస్ తొత్తులుగా వ్యవహరిస్తే భవిష్యత్తులో మూల్యం తప్పదని హెచ్చరించారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ఓటమిని ముందుగానే ఊహించిన జగన్మోహన్ రెడ్డి అభద్రత భావంతో జనసేన నాయకులు కార్యకర్తలను భయాందోళనకు గురిచేయాలని కలలు కంటున్నారన్నారు. జగన్మోహన్ రెడ్డి ఉడత ఊపులకు పోలీసులను అడ్డుపెట్టుకొని చేసే తాటాకు చప్పుళ్లకు భయపడే ప్రసక్తే లేదన్నారు. వైసిపి కండువా కప్పుకున్నట్టుగా వ్యవహరిస్తున్న పోలీసులపై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో న్యాయస్థానాలను ఆశ్రయిస్తామని వరుణ్ పేర్కొన్నారు.

## కార్యకర్తల ఇంటికి సురేంద్రబాబు



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** కార్యకర్తలు నాయకుల ఇంటికి నేరుగా అమిలినేని సురేంద్రబాబు చేరుకున్నారు. ముదిగల్లు గ్రామంలో ఆత్మీయ పలకరింపులతో ఆయన వారిలో ఉత్సాహం నింపారు. శ్రీనివాస్ రెడ్డి, మంజు తిమ్మరాజు, రాజశేఖర్ మనోహర్, రామన్న సునీత, సూరి, సరస్వతి ఇళ్ల వద్దకు సురేంద్రబాబు వెళ్లారు. అందరం ఏకతాటిపై నడిచి ముందుకెళ్దామని పిలుపు నిచ్చారు. గ్రామ పెద్దలకు పరామర్శలు, చిన్నారులతో ముచ్చట్లు చేశారు. యువకులతో చదువుల గురించి ఆరా తీశారు.

## నారా భువనేశ్వరిని కలిసిన పెండ్యాల శ్రీలత



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్ :** నిజం గెలవాలి కార్యక్రమంలో బాగంగా అనంతపురం జిల్లాకు విచ్చేసిన నారా భువనేశ్వరిని గురువారం అనంతపురం నగరంలో జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో-ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత పుష్పకుచాలని చేసి మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా నారా భువనేశ్వరి జగన్ రాక్షస పాలన అంతమయ్యే కాలం దగ్గరలోనే ఉందని జనసేన టీడీపీ ఉమ్మడి ప్రభుత్వ స్థాపనకు కృషి చేయాలని పెండ్యాల శ్రీలతకు తెలియజేశారు.

## ఎన్నికలు సజావుగా జరిగేలా చర్యలు

**శింగనమల మేజర్ న్యూస్ :** మండల కేంద్రం తహశీల్దార్ కార్యాలయంలో ఎన్నికల నిమిత్తం ఆర్ ఓ వెన్నెల శ్రీనివాసులు గురువారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ శింగనమల అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఉన్న ఆరు రెవెన్యూ మండలాల పరిధిలో మొత్తం 293 పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేశారన్నారు. అన్ని పోలింగ్ బూత్ లకు 293 బూత్ లెవెల్ అధికార్లు నియామకం చేసినట్లు తెలిపారు. బి ఎల్ వో లు పూర్తి స్థాయిలో పనిచేయాలని సూచించారు. పోలింగ్ కేంద్రాల వద్ద సదరు వివరాలను తెలుపుతూ పెయింటింగ్ వేయించి సెక్టార్ ఆఫీసర్ల యొక్క వివరాలను సేకరించాలని తెలిపారు. 32 గెజిటెడ్ హోదా ఉన్న అధికార్లను సెక్టార్ ఆఫీసర్ల గా నియమించి, వారికీ ట్రైనింగ్ ఏర్పాట్లు చేస్తామన్నారు. 32 మంది రూట్ ఆఫీసర్ల ను కూడా నియమిస్తూ ఉత్తర్వులు జారీ చేశారన్నారు. ఎన్నికలు సిబ్బందికి ట్రైనింగ్ ఇచ్చే మాస్టర్ ట్రైనర్లు కు కూడా మీటింగ్ ఏర్పాటు చేశామన్నారు. విఎస్టీ , వివిటి ఫ్లైయింగ్ స్క్వాడ్, అకౌంటింగ్ టీం తదితరులను కూడా నియమించి సమీక్ష చేశారు. నియోజకవర్గమలో మొత్తం ఓటర్లు 2 లక్షల 44 వేల 913 మంది వున్నారు. వారిలో పురుష ఓటర్లు 121731 మంది వున్నారు. మహిళా ఓటర్లు 1231 54 మంది వున్నారు. థర్డ్ జెండర్ ఓటర్లు: 28 మంది వున్నారు. అలాగే గవర్నమెంట్ ఆర్ట్స్ కళాశాల, అనంతపురంలో డిస్ట్రిబ్యూషన్ సెంటర్ గా వుంటుంది. స్ట్రాంగ్ రూమ్ , కౌంటింగ్ కేంద్రముగా జేఎన్టీయూ అడ్మినిస్ట్రేటివ్ బ్లాక్ ను ప్రతిపాదించామన్నారు.



# సమైక్యంగా మడకశిర కోటపై టిడిపి జెండా ఎగురవేద్దాం

**– టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్**



మడకశిర మేజర్ న్యూస్ : సమిష్టిగా సమైక్యంగా మడకశిర కోటపై టిడిపి జెండాను ఎగరవేస్తామని టిడిపి అభ్యర్థి సునీల్ కుమార్ ఉమ్మడి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం జరిగిన శంఖారావం సభలో డాక్టర్ సునీల్ కుమార్ మాట్లాడు తూ ఈ ఎన్నికలు నీతికి ధర్మానికి, చెడుకు మంచికి, రౌడీయిజానికి రాజకీయానికి, మధ్య జరుగుతున్న యుద్ధంగా ఆయన అభివర్ణించారు. ఈ యుద్ధంలో అందరూ కలిసికట్టుగా పనిచేసి మడకశిర కోటపై టిడిపి జెండాను ఎగరవేయాలని ఆయన కార్యకర్తలను కోరారు. అందరూ కలిసి పదునైన ఓటును ఆయుధంగ చేసుకొని అభివృద్ధి సారథి పార్టీకి ఓటుతో వేసుకోని ఆంధ్ర ప్రదేశ్‌ను కాపాడుకుందాం అంటూ కార్యకర్తలను ఉత్సాహపరిచారు. గతంలోఎమ్మెల్యే ఈరన్న, ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆధ్వర్యంలో గత ప్రభుత్వం పాలనలో 1400 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని ఆయన గుర్తు చేసారు. అయితే 2019 ఎన్నికల అనంతరం వైకాపా ఎమ్మెల్యే సెంటీమీటర్ రోడ్డు కూడా వేయించలేదని ఈ నేపథ్యంలో మడకశిర అభివృద్ధి చెందాలంటే బాబు రావాలని ఆయన పిలుపునిచ్చారు. మడకశిర ప్రాంతంలో అన్ని చెరువులకు నీరు అందించాలని ఇది ఒక చంద్రబాబు వల్లనే సాధ్యమ వుతుందని ఆయన పేర్కొన్నారు .అంతేకాకుండా ఆర్ అనంతపురం వద్ద ఏపీఐఐసీ వారు సేకరించిన భూముల్లో పరిశ్రమలు స్థాపించి నిరుద్యోగులకు తమ ప్రభుత్వం అధికారంలో రాగానే ఉపాధి అవకాశాలు కల్పిస్తామని ఆయన హామీ ఇచ్చారు. తనకు మడకశిర టిడిపి టికెట్ ఇచ్చి న నారా లోకేష్ కు సభాముఖంగా కృతజ్ఞతలు తెలిపారు. సమైక్యంగా సమిష్టిగా అందర్నీ కలుపుకొని 30 వేల మెజార్టీతో గెలుస్తామని ఈ సంధర్భంగా ఆయన ధీమా వ్యక్తం చేశారు.

# జిల్లా ప్రజలు కష్టాన్ని నమ్ముకున్నవాళ్లు..

**– జగన్‌ది దరిద్రపు పాదం – హంతకులు ప్రజాప్రతినిధులయ్యారు..**

**– పెనుకొండ శంఖారావం సభలో టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్**



**పెనుకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా ప్రజలు. కష్టాన్ని నమ్ముకున్నవాళ్లు అనంతపురం జిల్లా ప్రజలు. ఒకమంచి పని చేస్తే మంచి ప్రేమను పంచుతారు. పొరపాటు చేస్తే పాతిపెడతారని నారా లోకేష్ తెలిపారు. పెనుకొండ పట్టణంలోని మడకశిర రోడ్డులో గల తేజ కిరణ్ ప్లాస్టిక్ ఫ్యాక్టరీ పక్కన గురువారం సవితమ్మ ఆధ్వర్యంలో శంఖారావం బహిరంగ సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్యఅతిథిగా నారా లోకేష్ పాల్గొన్నారు. తొలుత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలవేసి సభని ప్రారంభించారు. ఈ సభలో జనసేన నాయకులు జిల్లా అధ్యక్షులు వరుణ్, తెలుగుదేశం సత్యసాయి జిల్లా అధ్యక్షులు బి.కె పార్థసారథి, నిమ్మల కిష్టప్ప, రాంభూపాల్ రెడ్డి హాజరై ఈ సభలో ప్రసంగిం చారు. అనంతరం నారా లోకేష్ సభలో మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లా అదిరిపోయిందని, సుగురు ఆంజనేయస్వామి దేవాలయం, భగవాన్ సత్యసాయి నిలయం ఉన్న పుణ్యభూమి ఈ ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రపంచంలోనే అతిపెద్ద పవిత్రమైన తిమ్మమ్మ మర్రిమాను ఉన్న పుణ్యభూమి ఈ ఉమ్మడి అనంతపురం జిల్లా అని అన్నారు. ఇంతటి పవిత్రమైన భూమిపై రెండో సారి వచ్చి నేను మాట్లాడటం అదృష్టంగా భావిస్తున్నా. జగన్ ది దరిద్రపు పాదం. విశాఖలో అడుగుపెట్టగానే ఎల్జీ పాలిమర్స్ గ్యాస్ లీకైంది. రెండో సారి బాయిలర్లు, రియాక్టర్లు పేలాయి. మొన్న బైజూస్ కూడా తగలబడి పోయింది. విశాఖ వెళ్లి మళ్లీ సిద్ధం అంటున్నాడు..మీకు ప్రజలు అంతిమ యాత్ర సినిమా చూపిస్తారు. హంతకులు ప్రజాప్రతినిధులు అయ్యారని విలువలు విశ్వసనీయత గురించి మాట్లాడే అర్హత జగన్ కు లేదన్నారు. ఏపీలో ప్రజాస్వామ్యం లేదని సునీతారెడ్డి అన్నారు. జగన్ విద్యుత్ ఛార్జీలు 9సార్లు పెంచాడు. 3 సార్లు బస్ ఛార్జీలు పెంచాడు. క్వార్టర్ ధరలు, ఇంటి పన్ను, చెత్తపన్ను ద్వారా బాదుడే బాదుడు. ప్రజలు పడే కష్టాలను నేను పాదయాత్రలో చూశాను. చంద్రబాబు, పవన్ సూపర్-6 మేనిఫెస్టో విడుదల చేశారు. 5 ఏళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగాలు వచ్చేదాకా రూ.3 వేలు నిరుద్యోగో భృతి అందిస్తాం. చదువుకునే బిడ్డకు రూ.15 వేలు యేటా ఇస్తాం. ఎంతమంది ఉన్నా ఒక్కొక్కొరికి రూ.15 వేలు ఇస్తాం. రైతులను ఆదుకునేందుకు పెట్టుబడి సాయంగా యేడాదికి రూ.20 వేలు అందిస్తాం. 18-59 ఏళ్ల మధ్య వయసున్న ప్రతి మహిళకు నెలకు రూ.1500లు ఇస్తాం. ప్రతియేటా 3 గ్యాస్ సిలిండర్లు అందిస్తాం. ఆర్టీసీ బస్సులో మహిళ ఉచితంగా ప్రయాణించేందుకు సౌకర్యం కల్పిస్తామన్నారు. 300 మంది బీసీలను హత్య చేశారు. అందుకే బీసీలకు డిక్లరేషన్ తీసుకొచ్చాం. 50 ఏళ్లు నిండిన బీసీలకు రూ. 4 వేల నెలకు పింఛన్ ఇవ్వబోతున్నాం. బీసీల రక్షణకు చట్టం తీసుకురాబోతున్నాం. సబ్ ప్లాన్ ద్వారా ఐదేళ్లలో 1.50 లక్షల కోట్లు ఖర్చు చేస్తాం. స్వయం ఉపాధి కోసం 5 ఏళ్లలో రూ.10 వేల కోట్లు ఖర్చు చేస్తాం. రూ.5వేల కోట్లతో ఆదరణ ద్వారా పనిముట్లు కూడా అందిస్తాం. చంద్రన్న బీమా 10 లక్షలు, పెళ్లి కానుక ద్వారా రూ.లక్ష ఇవ్వబోతున్నాం. అధికారుల చుట్టూ ఆరునెలలకు ఒకసారి తిరగకుండా శాశ్వత కుల ధృవీకరణ పత్రం ఇస్తాం. పెండింగ్ లో ఉన్న బీసీ భవనాలు నిర్మిస్తాం. అనంత జిల్లా అంటే మా కుటుంబానికి చాలా ప్రేమ. అనంతజిల్లా ప్రజలు ఎన్టీఆర్ ను గెలిపించి శాసనసభకు పంపారు. అందుకే కరువు జిల్లాకు కియా ను తెచ్చి చంద్రబాబు 50 వేల మందికి ఉపాధి కల్పించారు. చంద్రబాబు సీఎంగా ఉన్నప్పుడు 15 లక్షల ఎకరాల్లో వేరు శనగ పంట ఉండేది. ఇప్పుడు 3 లక్షల ఎకరాలకు తగ్గింది. నాడు జగన్ పాదయాత్రలో హంద్రీ నీవా ఫేజ్ -2 పూర్తి చేస్తామని చెప్పాడు. తట్ట మట్టి వేయలేదు. హెచ్.ఎల్సీ పూర్తి చేస్తామని చెప్పాడు. పెనుకొండ నాడు విజయనగర సామ్రాజ్యానికి రెండో రాజధాని. చంద్రబాబు పెద్ద ఎత్తున సాగునీటి ప్రాజెక్టులు తీసుకొచ్చారు. బాబాస్వామి దర్గా ఉన్న పుణ్యభూమి, పరిటాల శ్రీరాములు పట్టిన నేల ఇది. పరిటాల రవీంద్రను శాసనసభకు పంపిన నియోజకవర్గం ఈ పెనుకొండ. పౌరుషానికి మారు పేరు పెనుగొండ. టీడీపీ అధికారంలో ఉన్నప్పుడు ఎప్పుడూ లేని విధంగా అభివృద్ధి చేసుకున్నాం. గత ఎన్నికల్లో ఇక్కడ గెలిచిన ఎమ్మెల్యే ఏం చేశారు? ఆయనో అవినీతి అనకొండ. అన్నదమ్ములు నియోజకవర్గాన్ని కేక్ లా కట్ చేసుకున్నారు. పాదయాత్రలో జగన్ అనేక హామీలు ఇచ్చాడు. గోరంట్ల మండలానికి మడకశిర బ్రాంచ్ కెనాల్ నుండి నీళ్లిస్తానని చెప్పాడు. గొర్రెల పెంపకానికి శిక్షణా కేంద్రాన్ని ఏర్పాటు చేస్తానని చెప్పి పట్టించుకోలేదు. టీడీపీ-జనసేన ప్రకటించిన సవితను గెలిపించి శాసనసభకు పంపండి. ప్రతి ఇంటికి నీటి కుళాయి అందిస్తాం. పెనుగొండ కోటను పర్యాటకంగా అభివృద్ధి చేస్తాం. 60లక్షల మంది టిడిపి కార్యకర్తలే నాకు అక్కాచెల్లెళ్లు, అన్నాదమ్ములు. ప్రతి కార్యకర్తను నా గుండెల్లో పెట్టుకుంటా. మన లక్ష్యం ఒక్కటే సైకో జగన్ లేని ఏపీ, 40 రోజుల్లో ఎన్నికలు, రెండు నెలల్లో రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడబోతోంది, కలసికట్టుగా పనిచేసి ప్రజాప్రభుత్వం ఏర్పాటుకు టిడిపి-జనసేన కార్యకర్తలు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# పేదవారి సొంతింటి కలను సాకారం చేశాం

**- ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** పట్టణములోని పేదవారి సొంతిల్లి ఇంటి కలను సాకారం చేశామని ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా పట్టణంలోని టిడ్కో అపార్ట్మెంట్ లబ్ధిదారులకు రిజిస్ట్రేషన్ పత్రాలను ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలోని 1,440 మందికి సేల్ డీడ్ రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్ పత్రాలను పంపిణీ చేయడం నాకెంతో సంతోషంగా ఉందని వారు తెలిపారు. గతంలో చంద్రబాబు టిడ్కో అపార్ట్మెంట్లు కమిషన్లకు కక్కుర్తి పడి, పేదలపై నెలవారి కంతులు మోపి, లాభం పొందాలని చూస్తే, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఉచితంగా పేదలకు ఈ అపార్ట్మెంట్లు నిర్మించి పేదలకు అందించడంతోపాటు రిజిస్ట్రేషన్ చేసి యాజమాన్య హక్కులను కల్పించి పేదవారి సొంత ఇంటి కలను సహకారం చేసిన ఘనత ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డికి దక్కిందని వారు తెలిపారు. గతంలో ఎమ్మెల్యేగా పనిచేసిన వ్యక్తి కూడా ఇక్కడే కంకర వ్యాపారం చేశారని తెలిపారు. అంతేకాకుండా ఈ అపార్ట్మెంట్లో ప్లాట్లు పంపిణీ చేయడంతో పాటు రిజిస్ట్రేషన్ కు కూడా కేవలం ఒక్క రూపాయికే చేసి లబ్ధిదారులకు యాజమాన్య హక్కులను కల్పించడం జరిగిందన్నారు. మొత్తం 75 కోట్లతో 30 బ్లాక్ లను నిర్మించడం జరిగిందన్నారు. ఇప్పటికే 1440 మంది లబ్ధిదారులకు గాను 1000 మందికి రిజిస్ట్రేషన్లు పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇల్లు పూర్తి అయిన వారు ఇంట్లో చేరుకోవచ్చునని, అరాకురా పనులు ఇంకను పూర్తి కాలేదని వాటిని అనుకున్న సమయంలో పూర్తి చేస్తామని తెలిపారు. ధర్మవరంలో ఇప్పటికే 13,000 మందికి ఇంటి పట్టాలను అందించడంతోపాటు గృహ నిర్మాణ సౌకర్యమును కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ కాచెర్ల లక్ష్మి, కమిషనర్ రామ్కుమార్, కోటిరెడ్డి బాలిరెడ్డి, కౌన్సిలర్లు చందమూరి నారాయణరెడ్డి, మాసపల్లి సాయికుమార్, భాగ్యలక్ష్మి, గోరకాటి పురుషోత్తం రెడ్డి, రేగాటిపల్లి సురేష్ రెడ్డి, కడప రంగస్వామి, ఉడుముల రామచంద్ర, కాచర్ల అంజి, కృష్ణాపురం జమీర్ అహ్మద్, మేడాపురం సూరి, కేశవరెడ్డి, సరితల భాష, కత్తే పెద్దన్న ,సుభాన్ భాష, తీర్థాల రమణ, బాలం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రాన్ని కాపాడాలంటే చంద్రబాబుతోనే సాధ్యం

**-మహిళలు మెచ్చే విధంగా ఈసారి సంక్షేమ పథకాలు**

**-ప్రతి ఒక్కరూ ఆలోచించి నిర్ణయం తీసుకోవాలి**

**-ఎన్నికల ప్రచారంలో పరిటాల జ్ఞాన ప్రజలకు విజ్ఞప్తి**



**ధర్మవరం మేజర్ న్యూస్:** రాష్ట్రాన్ని కాపాడాలన్నా.. భవిష్యత్తు బాగుండాలన్నా.. అది చంద్రబాబు తోనే సాధ్యమని పరిటాల శ్రీరామ్ సతీమణి పరిటాల జ్ఞాన అన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా గురువారం ఆమె 23వ వార్డులో విస్తృతంగా పర్యటించారు. కోటగడ్డ పెద్దమ్మ ఆలయం నుంచి ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, కార్యకర్తలు నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఇంటింటికి వెళుతూ బాబు సూపర్ సిక్స్ పథకాలకు సంబంధించిన కరపత్రాలను అందజేస్తూ ముందుకు సాగారు. మేనిఫెస్టోలో ఉన్న పథకాలు వాటి వలన కలిగే లబ్ధి గురించి వివరించారు. పలుచోట్ల మహిళలతో మాట్లాడి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పరిటాల జ్ఞాన మాట్లాడుతూ ధర్మవరంలో ఎక్కడ చూసినా సమస్యలు కనిపిస్తున్నాయని ప్రజలు అనేక సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గతంలో శ్రీరామ్ పాదయాత్ర చేసిన సమయంలో ఈ సమస్యలను గుర్తించారని అధికారంలోకి వచ్చిన వెంటనే వాటిని పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ముఖ్యంగా చేనేత కార్మికులకు ఆయన అండగా ఉంటారన్నారు. హ్యాండ్ లూమ్ పరిశ్రమను కాపాడేందుకు ఆయన ఒక ప్రణాళికతో ఉన్నారని అలాగే మహిళలకు ఉపాధి కల్పించే విధంగా స్టిచ్చింగ్ యూనిట్లను తీసుకొస్తారని అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కొన్ని ప్రత్యేకమైన పరిస్థితులు ఉన్నాయని ఇలాంటి సమయంలో చంద్రబాబు ఒక్కరే రాష్ట్రాన్ని కాపాడగలరని అన్నారు.

# దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవు

**- హెచ్చరించిన చిలకం మధుసూదన్ రెడ్డి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** విజయవాడలోని జనసేన పార్టీ కార్యాలయ సిబ్బంది బస చేసే అపార్ట్మెంట్ పై పోలీసులు ఇష్టారాజ్యంగా ఎటువంటి కారణాలు చెప్పకుండా సోదాలు చేయడంలో ఆంతర్యం ఏమిటని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జనసేన అపార్ట్మెంట్ పై దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తప్పవని వారు హెచ్చరించారు. మంగళగిరి సీఐ బుధవారం రాత్రి పోలీసులు ఎవరి అనుమతి లేకుండా సోదాలు చేయడాన్ని తాము తీవ్రంగా ఖండిస్తున్నట్లు వారు తెలిపారు. జనసేన టిడిపిలో పొత్తు ఇప్పటికే ఖరారు అయినప్పటి నుంచి ముఖ్యమంత్రి జగన్ కు ఓటమి భయం పట్టుకొని, దిక్కుతోచని స్థితిలో కొట్టుమిట్టాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రి కి చేతనైతే ప్రజాస్వామ్యంగా ఎదుర్కోవాలి తప్ప పరోక్షంగా పోలీసులను అడ్డం పెట్టుకొని ప్రతిపక్షాలపై దాడులు చేయడం దారుణమని మండిపడ్డారు. ఈ ఐదేళ్ల పాలనలో వచ్చిన అవకాశాన్ని దుర్వినియోగం చేస్తూ ప్రజలను ప్రతిపక్షాలను భయాందోళనకు గురి చేయడం జరిగిందని తెలిపారు. ఎటువంటి బెదిరింపులకు తాము భయపడేది లేదని వచ్చే ఎన్నికల్లో జనసేన టిడిపి పార్టీ పొత్తుతోనే ప్రభుత్వం ఏర్పాటు చేస్తామని వారు తెలిపారు.

# మానవసేవే మాధవసేవ

**- శ్రీ సత్య సాయి భజన మండలి**



**ధర్మవరం టౌన్, మేజర్ న్యూస్ :** మానవసేవే మాధవ సేవ అని శ్రీ సత్య సాయి భజన మండలి నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, బ్రెడ్డు, బిస్కెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలకు సాయి సేవలో దాతగా పో లమడ సుబ్రహ్మణ్యం, పొలమడ రాగిణి దంపతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేసినందుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ రూపాలలో తాము పుట్టపర్తి సాయిబాబా ఆశీస్సులతో ఈ కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతోందని తెలిపారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రి సూపరిడెంట్ డాక్టర్ నజీర్ మాట్లాడుతూ ఇటువంటి సేవా కార్యక్రమాలు శ్రీ సత్య సాయి భజన మండలి వారు చేయడం రోగులకు వరంలాగా మారిందని తెలిపారు.

# ద్విచక్ర వాహనం చోరీ

**సోమందేపల్లి, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన సోమందేపల్లి లోని లక్ష్మి వెంకటేశ్వర కళ్యాణ మంటపం వద్ద గురువారం ఆపి ఉన్న ద్విచక్ర వాహనాన్ని ఎత్తుకెళ్లినట్లు బాధిత వాహన యజమాని నర్సింహులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సి.సి కెమెరాలు పరిశీలించగా ఓ వ్యక్తి వాహనాన్ని తీసుకువెళుతున్నట్లు పోలీసులు గుర్తించారు. అదే విధంగా పందులు ఎత్తుకెళ్తుండగా అడ్డు పడబోయిన వారిపై రాళ్ళు రువ్వినట్లు పందుల యజమానులు తెలిపారు. పట్టపగలే చోరీలు జరగడం పై విమర్శలు వినిపిస్తున్నాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ విజయ్ కుమార్ తెలిపారు.

# బీసీ డిక్లరేషన్ హామీలను నిలబెట్టుకోవాలి

**- ప్రజా రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీ రాములు**



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** బీసీ డిక్లరేషన్ సభలో టిడిపి అధినేత చంద్రబాబు రజకులు, వడ్డెరలను ఎస్సీ, ఎస్టీ జాబితాలో చేరుస్తామని ప్రకటించడం హర్షనీయమని, హామీని నిలబెట్టుకోవాలని ప్రజా రక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షులు శ్రీరాములు కోరారు. గురువారం ఆయన మాట్లాడుతూ చంద్రబాబు బీసీ డిక్లరేషన్ లో మేనిఫెస్టోలో అనేక హామీలు ఇచ్చారని, ముఖ్యంగా బీసీ కులాలకు ప్రత్యేక చట్టాన్ని ఏర్పాటు చేస్తామని చెప్పడాన్ని బీసీ ప్రజలందరూ స్వాగతిస్తున్నారు. బీసీలకు 50 సంవత్సరాలకే రూ .4,000 రూపాయలు పింఛన్లు ఇస్తామని, రజకుల ధోబీఘాట్లకు చట్టబద్ధంగా కబ్జాలకి గురికాకుండా పట్టాలు ఇస్తామ,ని కరెంటు బిల్లులు 200 యూనిట్ల వరకు ఉచితంగా కరెంటు ఇస్తామని హామీ ఇవ్వడం హర్షనీయమని తెలిపారు. బీసీ కులాలకు చట్టసభల్లోకి వెళ్ళడానికి ఎమ్మెల్సీను, నామినేట్ పోస్టులు ఇచ్చి రజకులకు , నాయి బ్రాహ్మణులను వడ్డెరలను కమ్మరై కుమ్మరి ఇలాంటి అనేక కులాలను ప్రోత్సహించి ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అన్ని విధాల తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుందని చెప్పారన్నారు. బీసీలకు కళ్యాణ మండపాలు నిర్మిస్తామని, ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని తెలిపారు. ఇచ్చిన హామీలన్నీ నెరవేరిస్తే టిడిపి 20 ఏళ్ల పాటు అధికారంలో ఉంటుందని తెలిపారు. బీసీ డిక్లరేషన్ లో ఇచ్చిన హామీలను స్వాగతిస్తున్నామని వడ్డే కుల్లాయప్ప ,వడ్డే అంజి, వడ్డే వెంకటేశు, నాయి బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓబులేసు నాయుడు ,ఆంధ్రప్రదేశ్ పూసల సంఘం హనుమంతు ,బేడ బుడగ జంగం వడ్డే అంజి ,మల్లీ తెలిపారు.

# ఎస్సీ హాస్టల్స్‌లో విద్యార్థులు పాస్ అయ్యేలా చదివించాలి

**- జేడీ మధుసూదన్ రావు**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ లోని టెన్త్, ఇంటర్, డిగ్రీ చదువుతున్న ప్రతి విద్యార్థిని పాస్ చేయించేలా చదివించాలని సాంఘిక సంక్షేమ శాఖ జేడీ మదుసూధన్ రావ్ వార్డెన్లను ఆదేశించారు. గురువారం నగరంలోని పెన్నార్ భవన్ లోని సిపివో ఆఫీసులో జిల్లాలోని ఎస్సీ హాస్టల్స్ వార్డెన్లతో జేడీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జేడీ మాట్లాడుతూ టెన్త్, ఇంటర్, పరీక్షలు జరుగు తున్నాయని, విద్యార్థులు ఎక్కువ సమయం హస్టల్స్ లోనే ఉంటారని, అందువలన వార్డెన్లు కూడా ఎక్కువ సేపు హాస్టల్లోనే ఉండాలన్నారు. తాజాగా జరిగిన ప్రీ ఫైనల్ పరీక్షల మార్కులను పరిశీలించి, మరిన్ని మార్కులు సాధించడానికి ప్రయత్నం చేసేలా విద్యార్థులను ప్రోత్సాహించాలన్నారు. చాలా ఏళ్లు మన దగ్గర ఉన్న పిల్లలనుపరీక్షల్లో పాస్ చేయించే బాధ్యత మనందరిపై ఉందన్నారు. పరీక్షలు ఒత్తిడిలేకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలని విద్యార్థులకు చెప్పాలన్నారు. టెన్త్, ఇంటర్ పరీక్షల్లో జిల్లా వ్యాప్తంగా వంద శాతంఉత్తీర్ణత సాధించి జిల్లాకు మంచి పేరు తీసుకురావాలన్నారు. 8,9తరగతులలోనే విద్యార్థుల చదువుపై దృష్టి పెడితే వారు పదో తరగతికివచ్చినప్పుడు ఎలాంటి టెన్షన్ పడాల్సిన అవసరం ఉండదన్నారు. విద్యాసంవత్సరం ముగిసే వరకు ఏ హాస్టల్లోనూ ఎలాంటి ఫిర్యాదులురాకూడదన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారంగా భోజనం వండి పెట్టాలనిఆదేశించారు. వచ్చే 2024-25 నూతన విద్యా సంవత్సరంలో అన్నిహాస్టల్స్ లో వంద శాతం అడ్మిషన్లు నిర్వహించాలని ఆదేశించారు. అలాగే జేవీడీ, తదితర అంశాలపై చర్చించి ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అనంతపురం, కళ్యాణదుర్గం ఏఎస్ డబ్ల్యూవోఓ దామోదరరెడ్డి, ఉరవకొండ ఏఎస్ డబ్ల్యూవో రామ్మోహన్, తాడిపత్రి ఏఎస్ఈబ్ల్యూవో ఫక్కీరయ్య, వార్డెన్లు, జిల్లా కార్యాలయం సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రంథాలయ పితామహుడికి నివాళి



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** గ్రంథాలయ పితామహుడు, పద్మశ్రీ గ్రహీత అయ్యాంకి వెంకటరమణయ్య వర్ధంతి గురువారం జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామయ్య చిత్రపటానికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్ పర్సన్ ఎల్ ఎం. ఉమా మోహన్ రెడ్డి , కార్యదర్శి పి. రమ పూలమాల వేసి నివాళులు అర్పించారు. అధ్యక్షులు ఉమా మాట్లాడు తూ అయ్యాంకి పత్రిక సంపా దకుడుగా, గ్రంథాలయ ఉద్యమ పితామహుడు గా, గ్రంథాలయ సర్వస్వం సంపాదకుడు గా గ్రంథాలయం లకు ఎంతో కృషి చేశారని కొనియాడారు. ఈ కార్యక్రమం లో సిబ్బంది ఇంతియాజ్ అహమద్, కావేరి సరస్వతి, ,విద్యార్థులు గ్రంథాలయ పాఠకులు పాల్గొన్నారు.

# సాయిబాబా దేవాలయంలో పల్లకి సేవ



**అనంతపురం, మేజర్ న్యూస్ :** గుంతకల్లు నియోజకవర్గం ఉన్నటువంటి షిరిడి సాయిబాబా దేవాలయంలో గురువారం కావడంతో ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి వచ్చిన భక్తాదులకు అన్నదానం నిర్వహించారు. సాయంకాలం సమయంలో పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు వీరయ్య, రామాంజనేయులు, శంకర, శీన మాట్లాడుతూ ఈ దేవాలయంలో పూజలు చేస్తే భక్తాదులు తమ కోరికలు తీరుతున్నాయని తెలియజేశారు.

# జగన్మోహన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకుంది

**–జనసేన కార్యాలయాల్లో పోలీసుల తనిఖీలను ఖండించిన నాయకులు**



కదిరి, మేజర్ న్యూస్ :రాష్ట్రంలో తెలుగుదేశం పార్టీతో పొత్తు పెట్టు కున్న తర్వాత రెండు పార్టీలకు ప్రజల్లో వస్తు న్న ఆదరణ చూసి ముఖ్యమంత్రి జగన్ రెడ్డికి ఓటమి భయం పట్టుకొందని జనసేన నాయకులు విమర్శించారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ భైరవ ప్రసాద్ మాట్లా డుతూ ఓటమి భయంతో బుధవారం రాత్రి పోలీసు వ్యవస్థను , అధికారులను అడ్డం పెట్టుకొని మంగళగిరి లోని జనసే నపార్టీ కేంద్ర కార్యాలయంలో ఉన్న సిబ్బంది ఉండే వ్యక్తిగత గదులను తనిఖీ చేసి వివరాలు అడగటం అత్యంత హేయమైన చర్యగా భావిస్తున్నాం. జగన్ రెడ్డి కి మరొక 40 రోజుల్లో ఓడిపో వడం ఖాయమని అన్ని సర్వేలు మీకు వ్యతిరేకంగా వస్తున్నాయని మా అధినేత పవన్ కళ్యాణ్‌పై బురద చల్లాలని చూస్తు న్నారు. వైసీపీలో చాలా మంది నేర చరిత్ర కలిగిన ఎమ్మెల్యేలు, మంత్రులు , ఎంపీ లు ఉన్నారని వారిపై చేయాలని డిమాండ్ చేశారు. పోలీసులు, రెవెన్యూ అధికారు లు, ప్రభుత్వ అధికారులు ఒక్కటే చెప్తున్నాం మీరు కొంచెం ఆలోచన చేయండి అని రాబో యేది జనసేనపార్టీ , తెలుగుదేశం పార్టీల ఉమ్మడి ప్రభుత్వమే అ న్నారు. సమావేశంలో కదిరి పట్టణ అధ్య క్షులు చలపతి, ఉపా ధ్యక్షులు లక్ష్మణ , ప్రధా న కార్యదర్శి అంజి బాబు, నల్ల చెరువు మండల కన్వీనర్ సాకే రవికుమార్,పెద్ద గోవిందు రెడ్డెప్ప , అరవింద్, వెంకట రమణ, రమణ తదిత రులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకపత్రం అందజేత



కదిరి, మేజర్ న్యూస్ : కదిరి పురపాలక సం ఘం నందు నైట్ వాచ్ మాన్ గా పని చేస్తూ అనారోగ్యంతో ఎస్.వెంకటరమణ మృతి చెందారు. గురువారం స్థానిక మున్సిపల్ కార్యా లయంలో మృతుడి భార్య ఎస్.శారద కి కారుణ్య నియామకం కింద పబ్లిక్ హెల్త్ వర్క ర్ గా ఉద్యోగ నియా మక పత్రమును కదిరి పురపాలక చైర్మన్ శ పి.సాధిక్ నజము న్నీసా, మున్సిపల్ కమిషనర్ కె . కిరణ్ కుమార్ , వైస్ చైర్ పర్సన్ రాజశేఖర్ రెడ్డి చేతుల మీదుగా అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమము నందు కౌన్సిలర్లు ఓంప్రకాష్ ,కళ్యాణ్ , మురళి పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవ వేడుకలు



కదిరి, మేజర్ న్యూస్ : అంతార్జాతీయ మహి ళా దినోత్సవము సంద ర్భముగా గురువారం కదిరి మండలంలోని బూరుగ పల్లి అప్పర్ ప్రైమరీ పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయురాళ్ళు క్రిష్ణవేణి,ప్రభ, అబ్బా వాండ్లపల్లి ఉపాధ్యా యురాలు సుధామయి తో టు టీచర్లు శ్రీనివా సులు, వెంకటశివ, గ్రామస్తులు కలసి సత్కరించారు. శాలు వాతో సన్మానించారు. అన్ని రంగాలలో రాణి స్తూ పిల్లలకు విద్యా బుద్దులు చెప్పడ ములో మహిళల పాత్ర ప్రశంశనీయమని వక్తలు తెలిపారు. ఒక వైపు క్యాన్సర్ మహ మ్మారితో పోరాడు తూ పిల్లలకు చదువు చెప్ప డంలో, వారికి విద్యా పరికరములు ఇవ్వడ ములో అత్యంత ప్రతిభ కనబరుస్తున్న ప్రదానోపాధ్యాయురాలు క్రిష్ణవేణి సేవలను ప్రసంశించారు. ఈ కార్యక్రమములో మహి ళా టీచర్లు ప్రభ తదిత రులు పాల్గొన్నారు.

# శంఖారావం బహిరంగ సభను జయప్రదం చేయండి

గాండ్లపెంట, మేజర్ న్యూస్: మండల కేంద్రంలోని స్థానిక తెలుగుదేశం పార్టీ కార్యాలయం నందు కదిరి నియో జకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంక టప్రసాద్ ఆదేశా నుసారం గురువారం మండల కన్వీనర్ కొండయ్య ఆధ్వర్యంలో కార్యకర్తల సమా వేశాన్ని నిర్వహిం చారు. ఈ కార్యక్రమం లో మండల కన్వీనర్ కొండయ్య మాట్లాడు తూ శుక్రవారం కదిరి నందు పివిఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా మధ్యాహ్నం 12 గంట లకు శంఖారావం బహిరంగ సభ నిర్వ హించడం జరుగుతుం దని, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జాతీ య ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాల్గొం టారని, ఈ కార్య క్రమంకు మండల వ్యాప్తంగా ఉన్నటువం టి తెదేపా నాయకులు, కార్యకర్తలు,సానుభూతిపరులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# సచివాలయ వ్యవస్థ దేశానికే ఆదర్శం : ఎమ్మెల్యే

**– తుమ్మల గ్రామంలో సచివాలయ నూతన భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి**



**అమడగూరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని తుమ్మల గ్రామపం చాయతీలో రూ.43. 60 లక్షలతో నూత నంగా నిర్మించిన గ్రామ సచివాలయాన్ని పుట్టపర్తి శాసనస భ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. తొలుత ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డికి తుమ్మల, కొట్టు వారి పల్లి గ్రామపంచాయ తీలోని ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు. వైఎస్ఆర్ సీపీ నాయకులు కార్య కర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బానసంచ పేల్చుతూ, ఎమ్మెల్యే దుద్దుకుంట పై పూల వర్షం కురిపించారు. అనంతరం ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే దుద్దు కుంట శ్రీధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఉద్దేశంతో ప్రతి గ్రామ పంచాయతీలోను ప్రభుత్వం కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి గ్రామ సచి వాలయాలను నిర్మించిందన్నారు. గ్రామ సచివాలయాల వ్యవస్థ ద్వారా ప్రజలకు ఇంటి ముంగిటి కే సంక్షేమ పథకాలు అందుతు న్నాయన్నారు. సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రజలుకు ఎలాంటి ఇబ్బందిలు కలవకుండా ప్రతి గ్రామ సచి వాలయంలో మన గ్రామ నిరుద్యోగ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించి నిరుద్యోగ వ్యవస్థను తీర్చిన ఘనత కూడా జగనన్నకే దక్కుతుం దన్నారు. సచివాల వ్యవస్థను యావత్ దేశం ఆదర్శంగా తీసు కుంటుందని ఎమ్మెల్యే తెలిపారు. ప్రజలు సచివాల వ్యవస్థ ద్వారా పొందే అన్ని రకాల సదుపాయా లను సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మె ల్యే ప్రజలకు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గజ్జల ప్రసాద్ రెడ్డి, జడ్పిటిసి శివ శంకర్ రెడ్డి, వైయస్సార్ సిపి మండల కన్వీనర్ సూర్యనారాయణ రెడ్డి, స్థానిక సర్పంచ్ లక్ష్మీ నరసమ్మ, సర్పంచులు ఆదినారాయణ, శ్రీధర్ రెడ్డి, మోహన్ రెడ్డి, సురేందర్ రెడ్డి, షబ్బీర్, శంకర, ఎంపీటీసీలు లక్ష్మీపతి, నాగరాజు, సురేందర్ రెడ్డి, సింగల్ విండో అధ్యక్షులు బొమ్మిరెడ్డి సూర్యనా రాయణ రెడ్డి, బొట్టు స్వామి, మండల రైతు సంఘం అధ్యక్షులు గుమ్మల ధర్మారెడ్డి రెడ్డి, మండల బూత్ కమిటీ కన్వీనర్ రంగారెడ్డి, వైఎస్ఆర్సిపి నాయ కులు సేవే నాయక్, ఖాసింపిరా, మాధ వరెడ్డి, హనుమంత్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొండా రెడ్డి, ప్రతాపరెడ్డి, భాస్కర, రవీంద్ర నాయక్, అశ్వర్థ నారాయణ, లక్ష్మీపతి, గంగులప్పా, సచివా లయ సిబ్బంది, వాలం టర్లు, గృహ సారథులు, వైద్య సిబ్బంది, అంగన్వాడి, ఆశా కార్యకర్తలు, వైయ స్సార్ సిపి నాయకులు కార్యకర్తలు తదిత రులు పాల్గొన్నారు.

# శంఖారావం సభకు గుండుమల దూరం..

**– అదే బాటలోనే ఆయన అనుచరగణం**

మడకశిర మేజర్ న్యూస్ : అట్టహాసంగా ఉమ్మడి పార్టీ శ్రేణుల ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హాజరుకాగా ఈసభకు ఆ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి దుమ్మా కొట్టు డం ప్రాధా న్యత సంతరించు కుంది. ఇప్పటి వరకు నియాజక వర్గంలో పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించే కార్యక్రమం ఏదైన అన్ని తానే అయ్యి ప్రధాన భూమికగా నిలిచి విజయ వంతం చేస్తూ వచ్చిన గుండుమల ఈ మధ్య కాలంలో మాజీ ఎమ్మెల్యే ఈరన్న ల మధ్య వివిధ కారణాలతో నెలకొన్న మనస్పర్ధల నేపథ్యంలో గురువారం జరిగిన శంఖారావ సభకు పార్టీ అధినేత తనయుడు, యువ నేత నారా లోకేష్ బాబు హాజ రైన సభకు తుమ్మా కొట్టడం పార్టీ శ్రేణులకు మదిని తొలిచి వేసింది. అయితే గుండుమల అనుచరులు పలువురు తమనేత తమ్ముడు అనా రోగ్యంతో చికత్స పొందుతున్న నేపథ్యంలో పరామర్శిం చేందుకు వెళ్ళి నట్లు పేర్కొంటుండడం విశేషం. మొత్తం మీద ఏది ఎమి అయితే ఏమి గుండుమల బాటలోనే జిల్లా పార్టీ అనుబంధ పదవులు కలిగిన జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షుడు మంజునాథ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు భక్తర్, రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి, అగలి జడ్పిటిసి ఉమేష్ ,ఐదు మండలాల కన్వీనర్లు ఇతర కన్వీనర్లు సైతం దుమ్మా కొట్టారు. ఇదిలా ఉండగా నారా లోకేష్ 12:30 కి మడకశిర సభకు విచ్చేసిన ప్పటికీ జనం పేలగా పాల్గొని వుండడంతో దాదాపుగా రెండు గంటల వరకు అక్కడే వేచి వుండాల్సిన పరిస్థితి అగుపించింది. దీనికి తోడు బూత్ కన్వీనర్లు సైతం పాల్గొనక పోవడంతో ఒకింత నారా లోకేష్ స్థానిక నేతలపై అసహనాన్ని వ్యక్తం చేశారు. లోకేష్ వచ్చినా జనం రాకపోవడంతో టిడిపి నేతల్లో గుబులు మొదలైంది కానీ చిట్ట చివరకు అనుకున్న మేరకు జనం రావడంతో ఊపిరి పీల్చుకున్నారు మొత్తం మీద చివరిగా సభ విజయవంతం కావడం పట్ల ఈరన్న వర్గం సంతృ ప్తి చెందగలిగారు. ఇది ఇలా ఉండగా గతంలో ఎమ్మెల్సీగా ఉన్న గుం డుమల తిప్పేస్వామి ఎమ్మెల్యేగా ఉన్న ఈరన్న ఇద్దరు నియోజ కవర్గ అభివృద్ధిలో విశేష పాత్ర పోషించారని నారా లోకేష్ పేర్కొనడం గమ నార్హం. అదేవిధంగా డాక్టర్ సునీల్ కూడా మాట్లాడుతూ తన తండ్రి అప్పటి ఎమ్మెల్సీ గుండుమల్ తిప్పేస్వామి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధి చెందిందే తప్ప స్థానిక ఎమ్మెల్యే ఆధ్వర్యంలో సెంటీమీటర్ రోడ్డు కూడా వేయలేదు అంటూ పేర్కొనడం కోసం మెరుపు.

# దినసరి మార్కెట్ వేలంలో పెరిగిన మున్సిపల్ ఆదాయం



మడకశిర మేజర్ న్యూస్ : మడకశిర నగర పంచాయ తీకి గురువారం నిర్వంచిన సంత మార్కెట్ వేలం ద్వారా 7.84 000 రూపాయలు ఆదా యం సమకూరింది. గత సంవత్సరం ఐదు లక్షల 50 వేల రూపాయలకు బేరం పాడగా ఈ సంవత్సరం అదనంగా 2.34 లక్షల రూపాయలు ఆదాయం సమకూరింది. ఈ చర్యతో మడకశిర నగర పంచాయతీ ఆదాయపు బాట పట్టిందని అర్థమవుతుంది .ఎందుకంటే గత ఐదు సంవత్సరాల కాలంలో వేలాలు నిర్వహించ కుండా అయినవారికి అప్పనంగా అప్పగించి అంతో ఇంతో రాసేసుకునే వారే తప్ప ఆదాయ మార్గాలు అన్వేషించిన చరిత్ర లేదు. నేడు కమిషనర్ మారడంతో కొత్త కమిషనర్ రంగస్వామి రావడంతో వేలాల నిర్వహణకు చర్యలు చేపట్టారు .అయినా ఇందు లో సైతం పాత కాపులు తమ ఎత్తుగడలు ఉపయోగించినప్పటికీ రెండుసార్లు వేలంపాట వాయిదా పడగా సంత మార్కెట్ వేలంలో మాత్రం హెచ్చు ఆదాయం సమకూరడం విశేషం. కానీ వారపు సంత, బస్టాండ్ లీజ్ వసూలు దారులు మాత్రము ఎవరూ పాల్గొనలేదు. వీటిని సైతం మరో మారు దండోరా వేయించి హెచ్చు ఆదాయం వచ్చే విధంగా టెండర్లు నిర్వహించాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ అధికారుల సైతం పాల్గొన్నారు.

# నేడు నారా లోకేష్ శంఖారావం బహిరంగ సభ

**– సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట**

కదిరి, మేజర్ న్యూస్ : రాష్ట్రవ్యాప్తంగా మాజీ మంత్రి నారా లోకేష్ చేపట్టిన శంఖారావం సభ కార్యక్రమాలు నిర్వహిస్తుండగా.. శుక్ర వారం కదిరి పట్టణ సమీపంలో మదనపల్లి రోడ్డు లో ఉన్న పీవీఆర్ ఫంక్షన్ హాల్ ఎదురుగా ఖాళీ ప్రదేశంలో బహి రంగ సభను కదిరి ఎమ్మెల్యే అభ్యర్థి కంది కుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ బహిరంగ సభకు సంబంధించి గురువారం సాయం త్రం ఎమ్మెల్యే అభ్యర్థి కందికుంట వెంకట ప్రసాద్ దగ్గరుండి పర్యవేక్షిం చారు. నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న టిడిపి శ్రేణులు ప్రజలు అభిమానులు పెద్ద ఎత్తున తరలిరా నుండ గా అందుకు సంబం ధించి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు కందికుంట వెంకట ప్రసాద్ తెలిపారు. పుట్టపర్తి నుంచి కదిరి పట్ట ణా నికి యువనేత నారా లోకేష్ 10 గంటలకు అలా చేరుకుంటారని, ఆపై 11 గంటలకు శంఖారావం కార్యక్ర మం ప్రారంభమ వుతుందని తెలియ జేశారు. ఎన్నికలు త్వరలో నేపథ్యం జరగ నున్న నేపథ్యంలో శంఖారావం నిర్వ హించడం జరుగు తోందన్నారు. కార్య క్రమంలో టిడిపి నాయకులు పవన్ కుమార్ రెడ్డి,ఇతర నాయకులు పాల్గొన్నారు.



# ఎన్నికల ప్రవర్తన నియమావళిపై అవగాహన ఉండాలి : డిఆర్ఓ

**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఎన్నికల ప్రవర్తన నియమావళిపై పూర్తి స్థాయిలో అవగాహన ఉండాలని డిఆర్ఓ కొండయ్య పేర్కొన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో సాధారణ ఎన్నికలు - 2024 పై గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు నిర్వహించిన శిక్షణా కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య మాట్లాడుతూ ఎన్నికల షెడ్యూల్ విడుదల కాగానే ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులోకి వస్తుందని, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రవర్తన నియమావళి పరిధిలోకి వస్తారన్నారు. ఎన్నికల కమీషన్ ఎప్పటికప్పుడు సూచనలు ఇవ్వడం జరుగుతోందని, వాటిని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు తెలియజేయడం జరుగుతుందని, సూచనలపై అవగాహన ఉండడం ఎంతో కీలకమన్నారు. ఏదైనా సందేహాలు ఉన్నా తమ దృష్టికి తీసుకువచ్చి నివృత్తి చేసుకోవాలన్నారు. రాజకీయ పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల్లో ఏం చేయాలి.. ఏం చేయకూడదు అన్న అంశాలపై పూర్తి స్పష్టత ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించరాదన్నారు. ఎన్నికల్లో నామినేషన్ ప్రక్రియ చాలా ముఖ్యమైనదని, వీలైనంతవరకు ముందుగానే నామినేషన్ వేసుకునేలా అభ్యర్థులకు తెలియజేయాలన్నారు. ఈవీఎం లు, మాక్ పోల్, ప్రొసీజర్స్, పోల్ డే రోజు ఏం చేయాలి అనే దానిపై సందేహాలు లేకుండా పూర్తి స్పష్టతతో ఉండాలని పేర్కొన్నారు. ఎన్నికల కోసం సెంట్రలైజ్డ్ కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేస్తున్నామని, సోషల్ మీడియా సెల్, మీడియా మానిటరింగ్ సెల్ కూడా ఏర్పాటు చేస్తామన్నారు. పోస్టల్ బ్యాలెట్, సివిధ, సివిజల్ యాప్ ల గురించి, ఐటి అప్లికేషన్స్ పై పూర్తి అవగాహన ఉండాలన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలింగ్ రోజు ఓటు వేయడంపై ఓటర్లకు అవగాహన కల్పించాలని, ప్రతిఒక్కరూ బాధ్యతగా ఓటు వేయాలని చెప్పాలన్నారు. అంతరాష్ట్ర సరిహద్దు ప్రాంతాల్లో చెక్పోస్టులను బలోపేతం చేశామని, సీజర్స్ నమోదు చేస్తున్నామన్నారు. ఎన్నికల కమిషన్ ఇచ్చిన సూచనలు అన్ని తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ శిక్షణా కార్యక్రమంలో రాజకీయ నాయకులు, సూపరింటెండెంట్ మైనుద్దీన్ పాల్గొన్నారు.


అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు

జనం కోసమే
సూర్య
మీ అభిప్రాయాలే మా కథనాలు,
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు.
ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై
మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే
మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి
చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం..
మరింత సమాచారం అందించాల్సిన
వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్తంగా
తెలియజేయాలని, ఎల్లవేళలా అందుబాటులో
ఉంటామని తెలియజేస్తున్నాం.
ఉమ్మడి అనంతపురం జిల్లాల
బ్యూరో అండ్ బ్రాంచ్ మేనేజర్
ఎన్. లక్ష్మీనారాయణ
ఫోన్ నెంబర్ : 63011 07116

# ఎన్నికల కోసం అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి



## - జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్ :** సాధారణ ఎన్నికలు - 2024 నేపథ్యంలో అన్ని రకాల ఏర్పాట్లను త్వరితగతిన పూర్తి చేయాలని జాయింట్ కలెక్టర్ కేతన్ గార్గ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. గురువారం అనంతపురం కలెక్టర్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి, మీడియా సెల్, సోషల్ మీడియా, సీవిజిల్, వెబ్ కాస్టింగ్, కంప్లైంట్ సెల్ తదితర ఏర్పాట్లకు సంబంధించి జాయింట్ కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ వీడియో కాన్ఫరెన్స్ హాల్ లో ఎన్నికలకు సంబంధించి కంట్రోల్ రూమ్, ఎంసిఎంసి, మీడియా సెల్, సోషల్ మీడియా, సీవిజిల్, వెబ్ కాస్టింగ్, కంప్లైంట్ సెల్ తదితర ఏర్పాట్లకు సంబంధించి ఏర్పాట్లను వేగంగా చేపట్టాలన్నారు. కంట్రోల్ రూమ్ ల కోసం సిబ్బందిని నియమించాలని, ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించేందుకు కోసం అవసరమైన అన్ని రకాల ఏర్పాట్లను చేపట్టాలన్నారు. అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలపై పూర్తి స్పష్టతతో ఉండాలన్నారు. ఆయా కంట్రోల్ రూమ్ లలో టీవీలు, కుర్చీలు, టేబుల్స్ ఏర్పాటు, తదితర ఏర్పాట్లపై పరిశీలన చేసుకుని పనులను పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ జి.రామకృష్ణారెడ్డి, అడిషినల్ ఎస్పీ విజయభాస్కర్ రెడ్డి, వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, ఎన్ఐసి డిఐఓ రవిశంకర్, డిసిఓ ప్రభాకర్ రెడ్డి, కలెక్టరేట్ ఏఓ అంజన్ బాబు, సోషల్ వెల్ఫేర్ జేడి మధుసూదన్ రావు, ఎలక్షన్ సెల్ సూపరింటెండెంట్ రవికుమార్, హార్టికల్చర్ డీడీ రఘునాథరెడ్డి, ఏపీఎంఐపీడీ ఫిరోజ్ ఖాన్, ఎపిజిఎల్ఐ డిడి భాస్కర్, ఫిషరీస్ డిడి కృష్ణ నాయక్, అధికారులు, పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
నేటి దినపత్రిక సూర్యలో కింది మండలాల్లో
పనిచేయుటకు ఉత్సాహవంతులైన,
యువకులు విలేకరులుగా కావలెను.
కుందుర్పి, శెట్టూరు, రాయదుర్గం

## నేడు సాయి ఆరామంలో మహిళా దినోత్సవం

పుట్టపర్తి టౌన్ మేజర్ న్యూస్ : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉద్యోగ ఉపాధ్యాయ జేఏసీ ఆధ్వర్యంలో శుక్రవారం సాయి ఆరామంలో నిర్వహించడం జరుగుతుందని జేఏసీ నాయకులు తెలిపారు. గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ శుక్రవారం ఉదయం 10 గంటలకు గణేష్ సర్కిల్ నుంచి ర్యాలీగా సాయి ఆరామం కు చేరుకొని అక్కడ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యుడు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి, ఉపాధ్యాయ ఎమ్మెల్సీలు ఎం. వి. రామచంద్ర రెడ్డి, టి. కల్పలత, చంద్రశేఖర్ రెడ్డి, ప్రభుత్వ ఉద్యోగుల రాష్ట్ర సమైక్య అధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి, ఉపాధ్యాయ సంఘాల రాష్ట్ర నాయకులు మెట్ట కృష్ణయ్య, అశోక్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొంటారన్నారు.



# పెన్నహోబిలం నూతన రథం నిర్మాణానికి శ్రీకారం

**-రూ.2.30కోట్లతో ప్రారంభమైన పనులు**
**-ప్రత్యేక పూజలు చేసి పనులు ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే విశ్వ**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లాలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రం పెన్నహోబిలం శ్రీ లక్ష్మీ నరసింహస్వామి క్షేత్రంలో కూలిపోయిన పాత రథం స్థానంలో కొత్త రథం నిర్మాణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. తొలుత తెల్లవారుజాము నుంచే ఆలయ తూర్పు ప్రాంగణంలో వైదిక, హోమ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11:15 నిముషాలకు ఉరవకొండ నియోజకవర్గ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి, ఆలయ ఈఓ విజయ్ కుమార్, అర్చకులు ద్వారకానాథ్, బాలాజీ తదితరులు ప్రత్యేక పూజలు చేసి రథ నిర్మాణ పనులు ప్రారంభించారు. అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈసందర్భంగా మాజీ ఎమ్మెల్యే, ఈఓ మాట్లాడుతూ రథం నిర్మాణానికి ప్రభుత్వం రూ.1.30 లక్షలు కేటాయించిందని భక్తుల విరాళాల రూపంలో సేకరించిన కోటి రూపాయలతో కలుపుకుని 2.30కోట్లతో పనులు మొదలు పెట్టినట్లు తెలిపారు. రథం నిర్మాణానికి నాణ్యమైన టేకు ను ఉపయోగిస్తున్నామని రథం 37అడుగులు ఎత్తు, 18 అడుగులు వెడల్పు, ఆరు చక్రాలు కలిగి ఉంటుందని చెప్పారు. ఏడాదిలోపు పనులు పూర్తి అవుతాయని చెప్పారు. అనంతరం మాజీ ఎమ్మెల్యే స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాథ్ రెడ్డి, జెడ్పిటిసి పార్వతమ్మ, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, పెన్నహోబిలం మాజీ చైర్మన్ అశోక్ కుమార్, మాజీ ఎంపీపీ చంద్రమ్మ, సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయ కమిటీ డైరెక్టర్ సుబ్బలక్ష్మి, ఆమిద్యాల సర్పంచ్ శ్రీరాములు, ఉప సర్పంచ్ వెంకటరెడ్డి, ఉరవకొండ సర్పంచ్ లలిత, బసవరాజు, ఆమిద్యాల రాజేష్, నాయకులు ముస్టూరు బాబు, జల్లిపల్లి సిద్దారెడ్డి, రాజశేఖర్ రెడ్డి, ఉదయ్ రెడ్డి, వెంకటేసులు, నాగప్ప, మల్లప్ప, నీలప్ప, రాకెట్ల రమేష్, దేవాలయ సిబ్బంది మారుతి ప్రసాద్, దీపక్, రామకృష్ణ, ప్రకాష్, అర్చకులు, గుండురావు, రామకృష్ణ రావు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీశ్రీ కళావేదిక ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం





**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** శ్రీశ్రీ కళావేదిక చైర్మన్ డా కత్తిమండ ప్రతాప్ సారథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర యువజన అధ్యక్షులు వడ్డి సుధాకర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు దేమకేతేపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా చిలమత్తూరు ఎంపీపీ వీఎస్ పురుషోత్తమ రెడ్డి హాజరై మహిళా సేవలను కొనియాడి, శ్రీశ్రీ కళావేదిక కార్యక్రమాలను అభినందించారు. వివిధ రంగాల్లో ఎంపిక చేసిన 33మంది మహిళలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఈడిగ తిరుమలేష్ ఎంఈఓ పద్మప్రియ సిడిపిఓ రెడ్డి రమణమ్మ ప్రధానోపాధ్యాయులు, జిల్లా కమిటీ సభ్యులు అనిల్, అశోక్, శశికళ, ఉపాధ్యాయులు సచివాలయ ఉద్యోగులు అంగన్వాడీ సిబ్బంది, వెలుగు సిబ్బంది, విద్యార్థులు తల్లిదండ్రులు మహిళలు పాల్గొన్నారు.

# నూతన కార్యాలయాలను ప్రారంభించిన జెడ్పీ చైర్ పర్సన్



**చిలమత్తూరు, మేజర్ న్యూస్ :** చిలమత్తూరు మండలం కొడికొండ గ్రామపంచాయితీ మొరంపల్లి గ్రామం నందు ఆర్ఓ వాటర్ ప్లాంట్, కొండికొండ పంచాయితీ కేంద్రంలో నూతనంగా నిర్మించిన గ్రామ సచివాయం, రైతు భరోసా కేంద్రం మరియు వై.యస్.ఆర్ వెల్ నెస్ సెంటర్ల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ, హిందూపురం నియోజక వర్గ సమన్వయకర్త దీపికా వేణుగోపాల్ హాజరయ్యారు. అనంతరం చిలమత్తూరు మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని చైతన్య మండల సమాఖ్య వారి ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళాదినోత్సవ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ మహిళా సాధికారత సాధించిన రోజు మహిళలకు సమాజంలో ఉన్నత స్థానం కలిపించినట్టుగా భావించి మన రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వై.యస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వ పథకాలలో సింహ భాగం మహిళలకు అందిస్తూ, ఇళ్ళ పట్టాలను మహిళల పేరు మీద అందిస్తూ, మహిళలను లక్షాధికారులను చేయడం మాత్రమే కాకుండా, రాజకీయంగా, సామాజికంగా ఉన్నత స్థానాన్ని కల్పిస్తున్నారు. ఈ సందర్భంగా గత నాలుగు సంవత్సరాలుగా వైఎస్సార్‌సిపి ప్రభుత్వంలో రాష్ట్రంలోని ప్రతి మహిళకు ప్రతి రోజు మహిళా దినోత్సవాన్ని అందించిన ఘనత జగనన్నకే దక్కుతుందని కొనియాడుతూ మహిళల తరపురము జగనన్నకు ధన్యవాదాలు తెలియజేస్తూ, రానున్న రోజుల్లో మహిళలు అందరు జగనన్నకు మద్దతుగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శ్రీ సత్య సాయి జిల్లా అగ్రి అడ్వైసరీ బోర్డు చైర్మన్ శ్రీ రమణా రెడ్డి, స్థానిక జడ్.పి.టి.సి, యం.పి.పి, వైస్ యం.పి.పిలు, సర్పంచులు, వై.యస్.ఆర్.సి.పి మండల కన్వీనర్లు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, మండల స్థాయి అధికారులు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పెద్ద ఎత్తున ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

# ఘనంగా సన్ రైజర్స్ పాఠశాలలో సైన్స్ కిడ్స్ ఉత్సవ్ అవార్డుల ప్రదానోత్సవం

**విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నతులుగా ఎదుగుతారు**
**ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు**



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** విద్యార్థులను ప్రోత్సహిస్తే ఉన్నతులుగా ఎదుగుతారని ఉరవకొండ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శివ, మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం స్థానిక సన్ రైజర్స్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో సైన్స్ కిడ్స్ ఉత్సవ్ -2024 అవార్డుల ప్రధానోత్సవం ఘనంగా జరిగింది. పాఠశాల కరస్పాండెంట్ మారెన్న ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఉరవకొండ రూరల్ సిఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శివ, మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీ కుమార్ రెడ్డి, సూపర్వైజర్ వెంకటరమణ పాల్గొన్నారు. మొదట సైన్స్ కిడ్స్ ఉత్సవ్ -2024 లో విద్యార్థులు తయారు చేసిన సైన్స్ నమూనాలను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శివ, మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి, సూపర్వైజర్ వెంకటరమణ మాట్లాడుతూ నేటి కాలంలో విద్యార్థులను తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రోత్సహిస్తే మేధావులుగా తయారై, ఉన్నత శిఖరాలను అధిరోహిస్తారన్నారు. గతంలో ఇలాంటి విద్యా వైజ్ఞానిక ప్రదర్శనలు లేవన్నారు. నేడు సాంకేతికపరంగా అభివృద్ధి చెందడంతో ప్రయోగాల పట్ల పిల్లలు ఆసక్తి పెరిగిందన్నారు. ప్రాథమిక స్థాయిలోనే విద్యార్థులను ప్రయోగాల వైపు మళ్లించిన సన్ రైజర్స్ స్కూల్ యాజమాన్యం, ఉపాధ్యాయ బృందాన్ని అభినందించారు. ముఖ్యంగా ఆడపిల్లల చదువు పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలన్నారు. అనంతరం సైన్స్ కిడ్స్ ఉత్సవ్- 2024 కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి విద్యార్థికి ప్రశంసా పత్రం, బహుమతులను అందజేశారు. అనంతరం విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉరవకొండ రూరల్ సీఐ ప్రవీణ్ కుమార్, ఎస్ఐ శివ, మండల వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ కుమార్ రెడ్డి, సూపర్వైజర్ వెంకటరమణ, పాఠశాల కరస్పాండెంట్ మారెన్న, ఉపాధ్యాయ బృందం సంధ్య శైలజ, మమత, రషీద, గౌతమి, అఖిల భాను, ఇందు ప్రియ, ఎం శైలజ, ఎర్రి స్వామి, నిత్య ప్రకాష్, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కార్పెంటర్ల సంక్షేమానికి కట్టుబడి ఉన్నాం

**- వైస్సార్సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై ప్రణయ్ రెడ్డి**
**-ఉరవకొండలో కార్పెంటర్ల కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయింపు**
**-ముఖ్య అతిథిగా హాజరైన యువనేత, వైస్సార్సీపీ నేతలు**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** కార్పెంటర్ల (వడ్రంగి) కార్మిక సంక్షేమానికి తమ నాయకులు వై. విశ్వేశ్వరరెడ్డి, తాము కట్టుబడి ఉన్నామని వైస్సార్సీపీ యువజన విభాగం జోనల్ ఇంచార్జ్ వై.ప్రణయ్ రెడ్డి తెలిపారు. ఉరవకొండ కార్పెంటర్స్ అసోసియేషన్ కార్యాలయ నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆ సంఘం నేతలు మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డికి విన్నవించారు. దింతో ఆయన ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ స్థానిక కొలిమి లే అవుట్ పక్కన రాయంపల్లి వెళ్లే దారిలో 3 సెంట్ల స్థలం కేటాయించింది. దింతో ఆ సంఘం నేతలు ప్రత్యేక కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. దీనికి ముఖ్య అతిథిగా యువనేత ప్రణయ్ రెడ్డి, సర్పంచ్ లలిత, జెడ్పిటిసి పార్వతమ్మ, ఉప సర్పంచ్ వన్నప్ప, మాజీ ఎంపీపీ చంద్రమ్మ హాజరయ్యారు.తొలుత యువనేతకు కార్పెంటర్ల సంఘం నేతలు ఘన స్వాగతం పలికారు. అనంతరం జరిగిన సభలో యువనేత మాట్లాడుతూ..ఉరవకొండ కార్పెంటర్ల సంఘం నేతలు తన యూనియన్ కు ప్రత్యేక కార్యాలయం లేకపోవడంతో కార్యక్రమాలు నిర్వహించడం ఇబ్బందికరంగా వుందని కార్యాలయం నిర్మించడానికి స్థలం కేటాయించాలని విజ్ఞప్తి చేసారని చెప్పారు. వారు అడిగిన వెంటనే దాదాపు 12 లక్షల నుంచి 15 లక్షల విలువైన స్థలం కేటాయించామని వెల్లడించారు. కార్పెంటర్స్ అసోషియేషన్ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా వాటి పరిష్కారానికి తమ వంతు కృషి చేస్తామన్నారు. మేము ఎన్నికప్పుడే వచ్చి అవి చెప్పి డబ్బులు ఇచ్చి మోసం చేసేవాళ్ళం కాదని నిరంతరం ప్రజల సంక్షేమం కోసం కట్టుబడి ఉన్నామన్నారు. మా నాయకులు జగన్మోహన్ రెడ్డి చెప్పినట్లు గా మీకు మంచి జరిగి ఉంటేనే వచ్చే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తు కు ఓటు వేయాలని అభ్యర్తించారు. అనంతరం ఆ సంఘం నేతలకు కేటాయించిన స్థలం తీర్మాన పత్రాన్ని సర్పంచ్ చేతుల మీదుగా యువనేత అందజేశారు. ఈ సందర్భంగా వారు ప్రణయ్ రెడ్డిని శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు బసవరాజు, ఏసీ ఎర్రిస్వామి, ఓబన్న, జేసిఎస్ కన్వీనర్ ఆసిఫ్, వక్ఫ్ బోర్డు డైరెక్టర్ మీరం బాషా, కో అప్షన్ పామిడి సలీమ్, వార్డు సభ్యులు కనేకల్ షాహనాజ్, వాసు, శర్మస్, మల్లికార్జున, కార్పెంటర్ల సంఘం గౌరవ అధ్యక్షుడు ఎస్ మహబూబ్ బాషా, తిమ్మరాజు, అధ్యక్షుడు కొత్తకోట అబ్దుల్ రెహమాన్, ఉపాధ్యక్షుడు అబ్దుల్, జాయింట్ సెక్రటరీ రాజు ఆచారి, ట్రెజరర్ శ్రీనివాసులు, రాష్ట్ర కార్యదర్శి బసవరాజు, డైరెక్టర్లు, సంఘం సభ్యులు, వైస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి



**బెలుగుప్ప, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని యలగల వంక తండాలో గురువారం వివాహ వేడుకలకు మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి హాజరై వధూవరులను ఆశీర్వదించారు. బెలుగుప్ప గ్రామ సర్పంచ్ సాలి భాయి, గంగ్యానాయక్ కుమారుడు అశోక్ నాయక్, శరణ్యబాయి వివాహ వేడుకలు యలగల వంక తండాలో జరిగింది. ఈ కార్యక్రమంకు ఎంపీపీ పెద్దన్న, మండల కన్వీనర్ మచ్చన్న, సింగల్ విండో అధ్యక్షులు శివలింగప్ప, శ్రీనివాసులు, జేసిఎస్ కన్వీనర్ శ్రీనివాసులు, సర్పంచులు రమేష్, బాబు నాయక్, వైస్ సర్పంచ్ పాతన్న, నాయకులు తిమ్మారెడ్డి, పూలప్రసాద్, బాబు రెడ్డి, మహేష్ యాలగలవంక తిమ్మారెడ్డి, వీరితో కలిసి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వర రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు.

# నన్ను ఆశీర్వదించి గెలిపించండి

# కళ్యాణదుర్గాన్ని అభివృద్ధి బాటలో నడిపిస్తా..

**– కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమ్మిలినేని సురేంద్రబాబు**



**అనంతపురం మేజర్ న్యూస్ :** కళ్యాణదుర్గం నియోజకవర్గం ప్రజలు నన్ను ఆశీర్వదించి ఆదరించండి కళ్యాణదుర్గం నియోజక వర్గాని అన్ని విధాల అభివృద్ధి బాటలో నడిపించి నియోజకవర్గ ప్రజల మన్ననలు పొందే విధంగా కృషిచేసి చూపిస్తానని కళ్యాణదుర్గం టిడిపి అభ్యర్థి అమిలినేని సురేంద్రబాబు పేర్కొన్నారు. గురువారం కళ్యాణదుర్గం మండలంలోని సిబావి గ్రామం నుంచి తన ఎన్నికల ఇంటింటా ప్రచారానికి మొదలుపెట్టారు. సిబావి గ్రామ ప్రజలు పార్టీ అభిమానులు కార్యకర్తలు సురేంద్రబాబుకు పూలమాలతో ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా సిబావి గ్రామంలోని గ్రామ దేవతకు పూజల నిర్వహించి పార్టీ కార్యకర్తలు నాయకులు మధ్య జెండా ఊపి తన ఇంటింటా ప్రచార కార్యక్రమం మొదలుపెట్టారు. ఈ సందర్భంగా అమలినేని సురేంద్ర బాబు మాట్లాడుతూ టీడీపీ మేనిఫెస్టోను ఇంటింటా సూపర్ సిక్స్ పథకాలను వివరిస్తూ ప్రజలతో మమేకమై తెలుగుదేశం పార్టీకి ఓటు వేసి కళ్యాణదుర్గంలో నన్ను గెలిపించాలని ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు. టిడిపి రూపొందించిన మేనిఫెస్టోను ప్రజలకు వివరిస్తూ వాటి ఉపయోగాలను ప్రజలకు క్షుణ్ణంగా తెలియజేస్తూ తెలుగుదేశం పార్టీని గెలిపించి అధికార పగ్గాలు చేపట్టే విధంగా మనమందరం సమిష్టిగా కృషి చేయాలని చంద్రబాబు పవన్ కళ్యాణ్ వల్లే రాష్ట్ర అభివృద్ధికి దోహదపడుతుందని విజన్ ఉన్న ఏకైక వ్యక్తి చంద్రబాబునాని ఈ సందర్భంగా ప్రజలకు వివరించారు. తెలుగుదేశం పార్టీ జనసేన కూటమితోనే రాష్ట్ర అభివృద్ధికి దోహద పడేలా వారి కార్యాచరణ ఉంటుందని అందుకు రాబోయే నెల రోజుల్లో అరాచక పాలన గద్దె దింపేలా తమ ఓటు హక్కుతో సంసిద్ధంగా ఉండాలని ప్రజలకు పిలుపునిచ్చారు. తెలుగుదేశం జనసేన ఉమ్మడి మేనిఫెస్టోను నూటికి నూరు శాతం అమలు చేస్తూ నియోజకవర్గంలో నా వంతుగా కూడా సొంతంగా మేనిఫెస్టోని తయారుచేసి నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషిచేసి ప్రజల మన్ననలు పొందుతానని నమ్మకం తనకు పూర్తిగా ఉందనే ధీమా వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మొదటిసారిగా ఇంత ప్రచారంతో సిబావి గ్రామంలో సురేంద్రబాబుకు అపూర్వస్పందనతో స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పార్టీ శ్రేణులతో ఇంటింటా ప్రచారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమలనేని సురేంద్రబాబు తో పాటు నాయకులు గోళ్ళ వెంకటేశులు, కొల్లాపూర్ అప్ప, రామ్మోహన్, అనిల్ చౌదరి, నారాయణప్ప, రామాంజి, స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని ప్రచార కార్యక్రమం చేపట్టారు.

# ముస్లింలకు సముచితస్థానం కల్పించాలి




**అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ :** అనంతపురం జిల్లా, అర్బన్ పాత ఊరు జామియా మసీదు నుండి ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఒక ఎంపీ రెండు ఎమ్మెల్యేలు కేటాయించాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ జేఏసీ వ్యవస్థాపక అధ్యక్షుడు ఐఎంఎం మహబూబ్ భాష మాట్లాడుతూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముస్లింలకు ఏడు సీట్లు కేటాయిస్తే టిడిపి పార్టీ ఒక సీటు మాత్రమే కేటాయించింది. చంద్రబాబు నాయుడు ముస్లింలపై కపట ప్రేమ చూపిస్తున్నారని తెలిసిపోయింది. రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కుతున్నారు. జిల్లా వ్యాప్తంగా ముస్లిం ఓటర్లను ఈ విషయం ప్రతి ముస్లింకు తెలిపి ఉద్యమం కొనసాగిస్తాం. అయితే మా ఓట్లు ఉమ్మడి జిల్లాలోని అనంతపురం పార్లమెంట్లో దాదాపుగా 3 లక్షల పైచిలుక ఉన్న మైనార్టీ ఓట్ బ్యాంక్, ముఖ్యంగా అనంతపురం అర్బన్ లో 70,000 వేల మంది కలిగిన ముస్లిం మైనార్టీలకు ఎమ్మెల్యే ఎంపీ టికెట్లు కేటాయించాలని కోరడం జరిగింది. ప్రధాన పార్టీలైన వైఎస్ఆర్సిపి టిడిపి లో అనంతపురం అర్బన్ టికెట్ మరియు ఎంపీ టికెట్ కేటాయించాలని లేనిపక్షంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ జేఏసీ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో భారీ ఎత్తున ధర్నా ర్యాలీ కార్యక్రమాలు నిర్వహిస్తామని, ఇవ్వని పక్షంలో ముస్లిం అభ్యర్థి ఇండిపెండెంట్గా పోటీ చేయించి ప్రధాన పార్టీలకు తగిన బుద్ధి చెప్తామని పార్టీలకు హెచ్చరిక చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీ హెల్పింగ్ హాండ్స్ ఆర్గనైజేషన్స్ వ్యవస్థాపక అధ్యక్షుడు షబ్బీర్, జాకీర్, వన్నూరు భాష, తాజ్, నూర్ మహమ్మద్, ముస్తఫా, షాకీర్, ఖాదర్ తదితరులు పాల్గొన్నారు.

# వాలంటరీ ముసుగులో దర్జాగా రోడ్డు కబ్జా..

**– రోడ్డుపైనే ఇల్లు నిర్మాణం తహశీల్దార్ నిలిపిన భేఖాతర్**

**– కోర్టు పరిధిలో ఉంది నిర్మాణం చేపడితే చర్యలు**



కనేకల్, మేజర్ న్యూస్ : ఇళ్లకు పోయే రోడ్డును ఆక్రమించి ఇల్లు నిర్మాణం కోసం బేస్ మట్టం నిర్మించి స్థానికులు ఫిర్యాదు మేరకు తహశీల్దార్ ఆ గ్రామం వెళ్లి సందర్శించి నిర్మాణం చేపట్టగలరని నిలిపివేసింది. తహశీల్దార్ ఆర్డర్ను బేఖాతరు చేస్తూ బేస్ మాటపై కాంక్రీట్ వేసిన సంఘటన కనేకల్ మండలం తుంబిగనూరు గ్రామంలో చోటుచేసుకుంది. తుంబిగనూరు గ్రామం ఎస్సీ కాలనీ కి చెందిన ఒక వ్యక్తి గత 20సంవత్సరాలుగా తన స్వాధీనంలో ఉన్నట్లు ఐదు సెంట్ల స్థలం రోడ్డు ను పొజిషన్ సర్టిఫికెట్ చేజిక్కించుకొని వారి కుటుంబ సభ్యులైన వాలంటరీ రోడ్డుపైనే ఇల్లు నిర్మాణం చేపట్టడానికి బేస్ మట్టం వేశారు. రోడ్డు గడ్డంగా ఇల్లు నిర్మాణం కొరకు వేసిన బేస్ మట్టం ఇళ్లకు పోయే దారికి అడ్డంగా ఉందని స్థానికులు కొందరు జనవరి 22వ తేదీ తహశీల్దార్ కు ఫిర్యాదు చేశారు. సంఘటన స్థలానికి తహశీల్దార్ వెళ్లి పరిశీలించి, ఈ బేస్ మట్టం రోడ్డు పైనే ఉందని నిర్మాణం నిలిపివేయాలని ఆర్డర్ వేశారు. తహశీల్దార్ ఆర్డర్ను బేఖాతరు చేస్తూ బేస్ మటన్ పైన బెడ్డింగ్ నిర్మాణం చేపట్టినట్లు తెలుస్తుంది. ఎస్సీ కాలనీలో 2015 సంవత్సరం ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం సర్వే నంబర్ 109 బి1లో 49 ఇంటి పట్టాలు తోపాటు ఒక అంగన్వాడి భవనం, రోడ్డుకు 2.15ఎకరాల స్థలమును ప్రభుత్వం కేటాయించింది. ప్రస్తుతం ఈ లేవార్డులోనే ప్లాట్ నెంబర్ 32 అంగన్వాడి కేంద్రానికి మధ్య ఉన్న రోడ్డుపైనే వాలంటరీ అక్రమంగా ఇల్లు నిర్మాణం కోసం బేస్ మట్టం వేశారు. ఈ బేస్ మట్టము వేయడంతో గ్రామ ప్రజలకు రైతులకు అంగన్వాడికి పోయే చిన్నపిల్లలకు దారి లేకుండా ఇబ్బందులు ఎదురయ్యాయి. రస్తా పై నిర్మించిన అక్రమ నిర్మాణాన్ని ఆపాలని గతంలో ఉన్న తహశీల్దార్ కి మరియు ఆర్డీవో కి విన్నవించిన స్పందన కరువైందని స్థానికులు తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ప్రజలకు ఉపయోగకరమైన రోడ్డును ఆక్రమం నుంచి కాపాడవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

**తహశీల్దార్ వివరణ :** బేసమట్టం నిర్మాణం చేపట్టడం వాస్తవమేనని ఇరువర్గాలు కోర్టుకు పోయినందున కోర్టు పరిధిలో ఉన్నందున జడ్జిమెంట్ వచ్చేంతవరకు ఎలాంటి నిర్మాణము చేపట్టరాదని. అలా నిర్మాణం చేపట్టిన ఎడల చట్టరీత్యా చర్యలు చేపడుతామని అధికారులకు ఆదేశించామని తహశీల్దారు తెలిపారు.



# నిస్వార్థ సేవకుడు కందికుంటను గెలిపించండి

**– కందికుంట గెలుపుకై కందికుంట యశోదాదేవి ప్రచారం**

కదిరి, మేజర్న్యూస్ :కదిరి నియోజకవర్గ ప్రజలకు సేవ చేయాలన్న ఏకైక లక్ష్యంతో 2004 సంవత్సరం నుంచి రాజకీయాలల్లో కొనసాగుతున్న నిస్వార్థ నాయకుడు కందికుంట వెంకటప్రసాద్ అని, ఆయనను వచ్చే ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలిపించాలని ఓటర్లను కందికుంట యశోదాదేవి కోరారు. ఎన్నికల ప్రచార కార్యక్రమంలో భాగంగా 12వ రోజు గురువారం కదిరి పట్టణంలోని 25వార్డులో ఇంటింటా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. కందకుంట యశోదాదేవి ప్రచారానికి వస్తుండడంతో అక్కా.. రండి అంటూ మహిళలు పెద్ద ఎత్తున సాదర స్వాగతం పలికారు. యశోదాదేవి బాబు ష్యూరిటీ.. భవిష్యత్తు గ్యారెంటీ కరపత్రాలు అందజేస్తూ..కందికుంట వెంకటప్రసాద్ సైకిల్ గుర్తుకు ఓటు వేసి రానున్న ఎన్నికలలో ఎమ్మెల్యేగా గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. కదిరి అంటే కందికుంట వెంకటప్రసాద్ అని రాష్ట్రం నలుమూలాల చెబుతారని. అలాంటి నాయకుడిని మనం అసెంబ్లీకి పంపితే మన నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రజల గురించి ఆలోచించి నాయకుడు, వారి సమస్యల పరిష్కారానికి చొరవ చూపే కందికుంట వెంకటప్రసాద్ను గెలిపించాలని కోరారు. కదిరికి స్థిరమైన నేత కందికుంట వెంకటప్రసాద్ అని ఓటర్లకు వివరించారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు డైమండ్ ఇర్ఫాన్, నాయకులు కటిక ఖాదర్బాషా,హిదాయత్, కౌన్సిలర్ అల్పా ముస్తఫా, బాబు, మున్నా, అయూబ్, ఖతాబ్, ఇలియాజ్, దాదాపీర్, ఏజాస్, అస్లాం, సలాంబీడి ఇస్మాయిల్, సీఏ ఫారుక్, నాసిర్ అలీ, అథిక్, యూనస్, సులేమాన్, బషీర్, ఐటిడిపి జె.ఎస్. మన్సూర్, మహిళా నాయకురాలు పర్వీన్భాను, రమణమ్మ, గంగరత్నమ్మ, ప్రేమలత, ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అన్నప్రాసన కార్యక్రమంలో ఎమ్మెల్యే దుద్దుకుంట

**అమడగూరు, మేజర్ న్యూస్ :**



ఐసిడిఎస్ చేపట్టిన అన్నప్రాసన కార్య క్రమంలో భాగంగా గురువారం పుట్టపర్తి ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి చిన్నారు లకు అన్నప్రాసన చేపట్టారు. తొలిత మండల పరిధిలోని తుమ్మల గ్రామ సచి వాలయం లో ఐసిడిఎస్ సూపర్వైజర్ గంగాదేవి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన అన్నప్రాసన కార్యక్ర మానికి పుట్టపర్తి శాసన సభ్యులు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి హాజరై చిన్నారులకు అన్నప్రా సనతో పాటు, అక్షరా భ్యాసం చిన్నారులతో చేయించారు. ఎమ్మెల్యే దుద్దుకుంట చిన్నా రులను ఎంతో ఆప్యా యతతో పలకరించి చిన్నారులను ఎమ్మెల్యే ఒడిలో కూర్చొని పెట్టి అన్నప్రాసనతో పాటు, అక్షరాభ్యాసం చేపట్టారు. ఎమ్మెల్యే దుద్దుకుంట చిన్నా రులపై చూపించిన ఆప్యాయతను పలు వురు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్ర మంలో ఐసిడిఎస్ సిబ్బంది, సచివాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శివదీక్ష ఇరుముడి కార్యక్రమం..

తనకల్లు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఉస్తిలిపల్లిలో మాఘ మాసం ఆరంభం నుండి 40 రోజులు శివదీక్ష గావించి గురువారం శివ దీక్ష ఇరుముడి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి నాగార్జున మాట్లాడుతూ ప్రతి యేటా ఉస్తీలిపల్లి గ్రామంలో యువకులు అన్నమయ్య జిల్లా తంబళ్లపల్లి శ్రీమల్లయ్య కొండ మల్లి కార్జున స్వామి దేవాలయానికి ఇరుముడి ని సమర్పించే ఆన వాయితీ ఎన్నో సంవ త్సరాలుగా నిర్వహిస్తున్నారు. ఈ సంవత్సరం 20 మంది శివదీక్ష గావించి ఇరుముడి స్వామి వారికి సమర్పించేందుకు కాలిన డకన బయలుదేరారు. ఈ శివదీక్ష పరులకు గురుస్వామి ఆధ్వ ర్యంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శివదీక్ష పరులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



### బాల్యవివాహాలు జరగకుండా..

# ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలి

## - పిల్లలకు నైతిక విలువలు నేర్పించాలి - జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి

**అనంతపురం బ్యూరో మేజర్ న్యూస్:** బాల్యవివాహాలు జరగకుండా ప్రతి ఒక్కరూ సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి పేర్కొన్నారు. ఆనంతపురం సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ సమీపంలోని కె.ఎస్.ఎన్ డిగ్రీ కాలేజ్ లో ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం గురువారం ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బీఎన్ శ్రీదేవి అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి, నగరపాలక సంస్థ మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు కోగటం విజయభాస్కర్ రెడ్డి, వాసంతి సాహిత్య, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఎం.గౌతమి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలకు పండగ రోజు అన్నారు. విజయానికి వయసు అడ్డంకి కాదన్నారు. మహిళలు ఆరోగ్యంగా ఉండాలని, కుటుంబం కోసం కూడా సమయం కేటాయించాలన్నారు. మారుతున్న కాలంలో కుటుంబం, ఉద్యోగం పెద్ద సవాళ్లతో కూడుకున్నదన్నారు. మహిళలకు విద్య ఒక్కటే ఆయుధమని, పిల్లలందరినీ బాగా చదివించాలన్నారు. ఎక్కడున్న చదువు ఒక్కటే మిమ్మల్ని కాపాడుతుందన్నారు. అమ్మాయిలు, అబ్బాయిలకు నేర్పించాల్సిన అంశాలు ఎన్నో ఉన్నాయని, వారు సమాజంలో ఎలా మెలగాలి అనేది, నైతిక విలువలను తల్లులు నేర్పించాలన్నారు. బాల్య వివాహములు నిలుపుదల చేయడంలో ఐసిడిఎస్ పిడి ఆధ్వర్యంలో చాలా చక్కగా పనిచేశారన్నారు. మహిళా దినోత్సవంలో భాగంగా నేను కుడా ఒక మహిళ గానే మీతో కలసి పని చేస్తానని తెలిపారు. ఒక స్త్రీ మాత్రమే అన్ని రంగాలలో పని చేయగలదన్నారు. సానుకూల దృక్పథం అలవర్చుకొని మహిళలు అన్ని రంగాల్లోనూ రాణించాలని, వారు కోరుకున్న లక్ష్యాన్ని చేరుకోవాలన్నారు. మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు.నగర మేయర్ వసీం సలీం మాట్లాడుతూ అన్ని రంగాలలో మహిళల పురోగతికి కుటుంబ సభ్యుల ప్రోత్సాహం అన్నది ఎంతో కీలకమైన అంశం అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి మహిళలకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, వారికోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టి వాటి ద్వారా ఆర్థిక అభివృద్ధికి సహకారం అందిస్తున్నారన్నారు. డిప్యూటీ మేయర్ కోగటం విజయ భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ



అంతర్జాతీయ, దేశ ఆర్థిక ప్రగతికి మహిళల ముందడిగే కీలకం అని, అంతర్జాతీయ మహిళా దినోత్సవం ఒక కార్మిక ఉద్యమం నుంచి వచ్చినదన్నారు. డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్య మాట్లాడుతూ మహిళలు పిల్లలను మంచిగా , ధైర్యవంతులుగా పెంచాలన్నా రు. స్త్రీలు ధైర్యంగా ఉన్నప్పుడే అన్ని రంగాలలో రాణించగలుగుతారన్నారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ డాక్టర్ బి.యన్.శ్రీదేవి మాట్లాడుతూ ఆడ పిల్లలను చంపకుండా కాపాడాలన్నారు. లింగ వివక్ష చూపకూడదన్నారు. ఆడ పిల్ల మరియు మగ పిల్లలను సమానంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా మహిళలలు, పిల్లలతో ప్రతిజ్ఞ చేయించారు. జిల్లా కలెక్టర్ చేతులమీదుగా పోస్టర్స్ ఆవిష్కరిం చడం జరిగింది. అంతేగాకుండా ఆటల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను జిల్లా కలెక్టర్ అందించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కి ,అతితులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, మెప్మా పిడి విజయలక్ష్మి, బీసీ వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, డిఎస్ఓ శోభారాణి, రెడ్స్ సంస్థ భానుజా, కెఎస్ఎన్ డిగ్రీ కాలేజీ ప్రిన్సిపాల్ శంకరయ్య, నోడల్ ఆఫీసర్ వనజాక్షి, అనంతపురం అర్బన్ సిడిపిఓ లలిత, నార్పల సిడిపిఓ మటం.భారతి దేవి, సి.డి.పి.ఓలు, సర్వీస్ హెూం ఆఫీసర్, చిల్డ్రన్ హెూం సూపరింటెండెంట్, సఖి మేనేజర్ సంతామణి మరియు సిబ్బంది, డి.సి.పి.ఒ అర్ మంజునాథ, చైల్డ్రన్ కోఆర్డినేటర్ కృష్ణమా చారి, గృహ హింస విభాగం లీగల్ కౌన్సిలర్ నర్మద, గీత, మల్లికార్జున, శిశు గృహ నుండి దీప్తి, లక్ష్మి దేవి, ఇస్నిప్ కోఆర్డినేటర్ రఘు, సాహిన, ఐసిపిఎస్ విభాగం నుండి చంద్రకళ, సంధ్య రాణి, రాజేష్ కుమార్, వసంత, వెంకట కుమార్, సంధ్య, రమాదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా ప్రగతితోనే దేశ ప్రగతి..

### - ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



ముదిగుబ్బ, మేజర్ న్యూస్ :ప్రస్తుత సమాజ ప్రగతి సాధించాలన్న మహి ళల పట్ల వివక్షత వీడి అన్ని రంగాలలో వారికి సమాన ప్రాధాన్యత కల్పించడానికి, మహి ళా రంగ ఆర్థిక అభి వృద్ధితోనే దేశ ఆర్థిక ప్రగతి సాధ్యమని.. మహిళా సాధికారత కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పలు కార్య క్రమాలు చేపట్టా యని గురువారం స్థానిక క్రాంతి మండల సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహించిన అంత ర్జాతీయ మహిళా దినోత్సవం కార్యక్రమంలో ఏపిఎం హేమ లత, సమాఖ్య అధ్యక్షులు పద్మావతి పేర్కొన్నారు. మహిళా సాధికారతతోనే దేశ అభివృద్ధి సాధ్యమ న్నారు. ప్రతి ఇంటా మహిళలు చిన్నారులు పట్ల వివక్షత వీడాలని వారికి తగు ప్రాధాన్యత కల్పించాలన్నారు. బాలుర తోపాటు బాలికలకు విద్యాబుద్ధులు నేర్పించాలని, బాల్య వివాహాలు వలన సంభవించే దుష్పరి ణామాలను గుర్తించి బాల్యవివాహాల నిరోధానికి కృషి చేయా లన్నారు. మూఢన మ్మకాలు, వివక్షత వీడి బాలికలు ఉన్నత చదు వు ద్వారా సమాజంలో ఉన్న స్థాయికి చేరుకునేలా ప్రోత్సాహించాలన్నారు. బాల్య వివాహ రహిత సమాజమే ధ్యేయంగా అందరూ కృషి చేయాలన్నారు. అన్ని రంగాలలో మహి ళల పురోగతికి సమాజం, కుటుంబం ప్రోత్సాహం అందించాలన్నారు. ప్రతి మహిళను గౌరవించే సంస్కా రాన్ని ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు జీవించేలా తోడ్పాటు అందించాలన్నారు. మహిళలు బాలికలపై జరిగే దాడులు అకృ త్యాలు అరికట్టడానికి ప్రతి ఒక్కరూ తమ వంతు సాయం అందించాలన్నారు. ఈ కార్య క్రమంలో సిడిపిఓ సర స్వతి, సూపర్వైజర్ చంద్రమ్మ, లలితమ్మ, అంగన్వాడి మండల అధ్యక్షులు రజియా, ఇందుమతి, అంగ న్వాడీలు, తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మైనార్టీ మోర్చా అసెంబ్లీ కోఆర్డినేటర్ దస్తగిరికి సన్మానం

నల్లమాడ, మేజర్ న్యూస్ : మండల బిజెపి నాయ కులు ఆధ్వర్యంలో గురువారం బిజెపి పార్టీ కార్యాలయంలో సత్యసాయి జిల్లా మైనార్టీ మోర్చా అసెం బ్లీ కోఆర్డినేటర్ యస్. దస్తగిరి భాషకు బిజెపి నాయకులు దు శాలు వలు, పూలమాలలతో పూలమాలతో సన్మానించారు.ఈ సంద ర్భంగా బిజెపి నాయ కులు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వైఎస్ఆర్సిపి వ్యవ హరిస్తున్న తీరుపై, అన్యాయాలు, అక్ర మాలు,దోపిడీలు, అరాచకాలు, రౌడీ రాజ్యాన్ని వచ్చే ఎన్ని కలలో ముస్లిం మైనార్టీ ఓట్లతో వైసీపీ ప్రభు త్వానికి సరైన బుద్ధి చెప్పాలన్నారు. విధం గా గ్రామాలలో ప్రచార ఉద్యమాన్ని కొనసాగించాలన్నారు. అదేవి ధంగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటిస్తూ13 శాతం ఉన్న మైనార్టీ ముస్లిం లలో చైతన్యం తీసు కువస్తామని, నరేంద్ర మోడీ మైనార్టీ ముస్లిం లకు ప్రవేశపెడు తున్న టువంటి పథకాలపై ప్రజలకు పూర్తిస్థాయి లో అవగాహన కల్పి స్తూ 2024 ఎన్నికల్లో రాష్ట్రంలో మరొక సారి, కేంద్రంలో మరొకసారి ఆంధ్రప్రదేశ్ లో డబుల్ ఇంజన్ ప్రభుత్వం తీసుకురావడానికి పూర్తిస్థాయిలో సహాయ సహకారాలు అందిస్తూ శాయిశక్తుల కృషి చేస్తామని తెలి యజేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తలుపుల గంగాధర్, రాష్ట్ర కార్యదర్శి మైనుద్దీన్, యస్.దస్తగిరి భాష, నల్లమాడ బిజెపి మండల అధ్యక్షులు మురళి మోహన్ తదితరు లు పాల్గొన్నారు.





## రాష్ట్రంలో నిరంతరాయంగా అభివృద్ధి

### - రాష్ట్ర ప్రభుత్వ విద్యా సలహాదారు ఆలూరు సాంబ శివారెడ్డి.
### - శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు
### - నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, బ్రిడ్జి ప్రారంభోత్సవం

**బుక్కరాయసముద్రం మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సారథ్యంలో నిరంతరాయంగా రాష్ట్రంలో అభివృద్ధి జరుగుతోందని ఆలూరు సాంబశివారెడ్డి, ఎం. వీరాంజనేయులు అన్నారు. బుక్కరాయసముద్రం మండల కేంద్రం పరిధిలో ఉన్న విరుపాక్షి నగర్ లో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లు, మరియు బ్రిడ్జి ను, గుజ్జలసరళాదేవి నగర్ లో మంచినీటి సౌకర్యం కోసం ఏర్పాటు చేసిన పైపు లైన్ మోటర్ ను వారు ప్రారంభించారు. దాదాపు రూ.23.00 లక్షలతో సీసీ రోడ్లు, బ్రిడ్జి నిర్మాణం చేశారు మరియు మంచి నీటి సౌకర్యం కోసం దాదాపు రూ.2.50 లక్షల నిధులతో బోర్, పైపు లైన్, మోటార్ లను ఏర్పాటు చేశారు. వారు మాట్లాడుతూ.. ఎన్నికలలో ఇచ్చిన ప్రతి ఒక్క హామీని అమలు చేసిన ఘనత జగనన్నకే దక్కుతుందన్నారు. చేసిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరిస్తూ ఎన్నికల్లో ధైర్యంగా ప్రజల వద్దకు ధైర్యంగా వెళుతున్నామన్నారు. ప్రతిపక్షాల ప్రచారాన్ని నమ్మే పరిస్థితుల్లో ప్రజలు లేరన్నారు. త్వరలో జరగనున్న ఎన్నికల్లో వైఎస్సార్సీపీ విజయకేతనం ఎగురవేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్సార్సీపీ మండలఇంచార్జ్ ఆలూరు రమణా రెడ్డి ప్రజాప్రతినిధులు, మండల అధికారులు, వైఎస్సార్సీపీ నాయకులు, పాల్గొన్నారు.

## నారా లోకేష్ శంఖారావం సభకు తరలిరండి



ఓబులదేవరచెరువు, మేజర్ న్యూస్ : నేడు కొత్తచెరువులో జరిగే తెలుగుదేశం జాతీయ ప్రధాన కార్య దర్శి, నారా లోకేష్ హాజరయ్యె శంఖా రావం సభకు మండల నుండి అధిక సంఖ్యలో తరలిరావాలని కన్వీ నర్ జయచంద్ర తెలి పారు. మండలంలోని నాయకులు, కార్యక ర్తలు, ఎంపీటీసీలు, సర్పంచులు, బూత్ కన్వీనర్లు, ప్రజలు, అభిమానులు తరలి రావాలని కోరారు.

## ఎన్నికల్లో ఎదుర్కోలేక పోలీసులతో జన సైనికులకు బెదిరింపులు..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఎన్నికలు సమీపిస్తున్న కొద్ది జనసేన ,టిడిపి కూటమిని ఎదుర్కోలేక వైసిపి కక్ష సాధింపులకు పాల్పడుతోందని జనసేన నగర అధ్యక్షులు పొదిలి బాబురావు, జిల్లా ప్రధాన కార్యదర్శి కుమ్మర నాగేంద్ర, జిల్లా కార్యదర్శిలు రాపా ధనుంజయ్, జయమ్మ, జనసేన మైనార్టీ నాయ కులు ఎస్ నజీర్ లు అన్నారు. గురువారము స్థానిక సప్తగిరి సర్కిల్ జనసేన పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన




మీడియా సమావేశం లో వారు మాట్లాడుతూ మంగళగిరిలో జనసేన సిబ్బంది నివసించే అపార్ట్మెంట్లకు వెల్లిన పోలీసులు భయభ్రాంతులకు గురి చేసే విధంగా రేపు అభిషేకం గదులను తనిఖీ చేయడం, ఏయే గదిలో ఎవరుంటారని విచారణ పేరిట దురుసుగా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు లాంటిదన్నారు. పోలీసులు చట్టానికి లోబడి పని చేయాలి కానీ తాడేపల్లి ప్యాలెస్ తొత్తులుగా వ్యవహరిస్తే భవిష్యత్తులో మూల్యం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నగర ప్రధాన కార్యదర్శిలు మేదర వెంకటేష్, రోళ్ళ భాస్కర్, హుస్సేన్, దరాజ్ భాష, నగర కార్యదర్శిలు అంజి, ఆకుల అశోక్, మరియు వీరమహిళలు అనసూయ, దాసరి సరిత, నాయకులు హిద్దూ, విజయ్ రాయల్, హరి, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## శంఖారావం సభకు తరలిరండి : టిడిపి మండల కన్వీనర్

తనకల్లు, మేజర్ న్యూస్ : తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్య దర్శి నారా లోకేష్ నేడు కదిరి సమీపంలోని మదనపల్లి రోడ్డు లో ఉన్న దేవర చెరువు వద్ద ఉదయం 12 గంటలకు నిర్వహిం చనున్న శంఖారావం సభకు మండల పార్టీ శ్రేణులు తరలిరా వాలని మండల కన్వీనర్ రెడ్డి శేఖర్ రెడ్డి పిలుపునిచ్చారు. మండలంలోని తెలుగు దేశం పార్టీ, జనసేన పార్టీ నాయ కులు కార్యకర్తలు, అభిమా నులు మాజీ ఎంపీ టీసీలు మాజీ సర్పం చులు, ప్రజలందరూ పాల్గొని యువ నేత నారా లోకేష్ సందేశాన్ని వివరించి వచ్చే ఎన్నికల్లో పార్టీ గెలుపునకు సన్నద్ధం కావాల్సి ఉంటుందని తెలిపారు.

## జనసేన పార్టీలో చేరిన నాగేంద్ర వర్గం



కొత్తచెరువు మేజర్ న్యూస్ : శ్రీ సత్య సాయి జిల్లా కొత్తచెరువు మండలం ప్రధాన కార్యదర్శి పత్తి చంద్రశేఖర్ మరియు కొత్తచెరువు మండల కన్వీనర్ పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో కొత్తచెరువుకు చెందిన గాజుల నాగేంద్రప్రసాద్, తన వర్గీయులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు కొత్తచెరువులోని నాగేంద్ర ఇంటి వద్ద మీటింగ్ ఏర్పాటు చేసి దాదాపు 30 కుటుంబాలు జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా పత్తి చంద్రశేఖర్ కండువాలు కప్పి వారందరినీ సాదరంగా ఆహ్వానించారు. అనంతరం మీడియాతో నాగేంద్ర మాట్లాడుతూ జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి ప్రజలకు సేవ చేయాలనే ఉద్దేశంతో పార్టీలో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు డి.నరేంద్ర కుమార్, కిష్ట, సుధీర్, నిజాంవలి, గూడ మధు, సోము తదితరులు పాల్గొన్నారు.

## శివయ్య పండుగకు ముస్తాబైన శివాలయాలు

నంబులపూలకుంట, మేజర్ న్యూస్ :మహా శివరాత్రి పండగ సందర్భంగా మండ లంలోని అన్ని శివాల యాలు ముస్తా బయ్యాయి. భక్తిశ్ర ద్ధలతో నిర్వహిం చుకో నున్నారు. శివయ్య పండుగ పురస్కరిం చుకొని ధనియాల చెరువు భైరవేశ్వర ఆల యం వద్ద ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వ ర్యంలో ప్రత్యేక పూజ లు నిర్వహించి అనం తరం అన్నదాన కార్య క్రమం రాత్రికి జాగరణ సందర్భంగా ఆర్కెస్ట్రా కచేరి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు గ్రామ స్తులు తెలిపారు. భక్తాదులు జాగరణ కార్యక్రమంలో పాల్గొ నాలని, ఎన్ పి కుంట శివాలయం వద్ద గణ పతి హెూమం, పూజా కార్యక్రమాల తోపాటు, జాగరణ మహెూత్స వానికి అన్ని శివాల యాల వద్ద ప్రత్యేక కార్యక్రమాలను చేపట్టారు. తిమ్మమ్మ మర్రిమాను వద్ద రథోత్సవం ఎమ్మెల్యే పీవీ సిద్ధారెడ్డి ప్రారం భించారు. అనంతరం సమీప గ్రామాలైన గ్రామా లలో దిగవ గూటిపైలు పలు గ్రామాలలో ఊరేగింపు కార్యక్రమం నిర్వహిం చారు.

## భైరవేశ్వర తిరుణాలకు రూ. 10వేలు విరాళం



నంబులపూలకుంట, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ధనియాని చెరువు నం దు వెలసిన శ్రీ భైరవే శ్వర ఆలయంలో మహా శివరాత్రి జాగన్న సందర్భంగా నిర్వ హించే తిరుణాలకి గాండ్లపెం ట మండలం గాజులవారిపల్లి కి చెందిన జనసేన పార్టీ కి చెందిన మహిళా నాయకురా లు సత్య వతి అన్నదాన కార్య క్రమానికి రూ.10వేలు విరాళం అందించారు. సాయం చేయాలని కోరిన వెంటనే విరాళ అందజేసిన చేసిన మహిళ నాయకురాలు సత్యవతికి ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియ జేశారు.

## నేడు అంతర్జాతీయ మహిళా దినోత్సవం

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఏపీటీఎఫ్ అనంతపురం జిల్లా శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం నగరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహిస్తున్నట్లు, మహిళా ఉపాధ్యాయులు నాయకులు కార్యకర్తలు సబ్ కమిటీ సభ్యులు రాష్ట్ర కౌన్సిలర్లు జిల్లా వ్యాప్తంగా తరలివచ్చి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి నరసింహులు ,జిల్లా అధ్యక్షులు రాయల్ వెంకటేష్, ప్రధాన కార్యదర్శి ఎస్ సి రాజుద్దీన్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు గాయత్రి ,సుభద్ర, సతీష్, రాష్ట్ర కౌన్సిలర్లు బి అంజలి దేవి, జిల్లా నాయకులు పుల్లయ్య, తిప్పేస్వామి, రామమూర్తి, హిమగిరి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

నల్లచెరువు, మేజర్ న్యూస్ :మండల కేంద్రంలోని ఐసిడిఎస్ శాఖ సిడి పివో గంగరత్నమ్మ ఆధ్వర్యంలో గురు వారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు.ఐసిడిఎస్ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు అంగన్వాడీ సిబ్బంది నినాదాలు చేస్తూ ర్యాలీ నిర్వహించారు. సీడిపివో మాట్లాడుతూ ఆడపిల్లలను అన్ని రంగాల్లో ముందుకు రాణించే విధంగా తల్లి దండ్రులు ప్రోత్స హించాలని, చిన్న వయసులో ఆడ పిల్ల లకు వివాహం చేయ రాదని, ఇలా చేయడం వలన పుట్టబోయే పిల్లలు అనారోగ్యం బారిన పడుతా రని, తల్లి ప్రాణాలు అపాయంఅని, మహిళలు పై జరుగుతున్న దాడు లను అరికట్టడానికి కేంద్ర రాష్ట్ర ప్రభు త్వాలు, ప్రత్యేక చర్య లు తీసుకోవాలని కోరారు. మహిళలు వంటింటికి పరిమితం కాకుండా అన్ని రంగా ల్లో రాణించాలని ఆమె తెలిపారు. కార్య క్రమంలో అంగన్వాడీ సిబ్బంది పాల్గొన్నారు.



# ఎన్నికల్లో మీడియా పాత్ర కీలకం..

### – జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య..



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** రానున్న శాసనసభ, పార్లమెంట్ ఎన్నికలలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు ప్రజలకు సరైన సమాచారాన్ని అందించడంలో అత్యంత కీలక పాత్ర పోషించాలని జిల్లా రెవెన్యూ అధికారి కొండయ్య తెలిపారు. గురువారం పుట్టపర్తి కలెక్టర్ కార్యాలయంలో సార్వత్రిక ఎన్నికలు – 2024 పై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులకు ప్రత్యేక వర్క్ షాప్ శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల నిర్వహణ ప్రక్రియకు సంబంధించిన పలు విషయాలను కూలకుశంగా వివరించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పలు అంశాలపై అవగాహన కల్పిస్తూ సూచించారు. ఎన్నికల నిర్వహణ సమయంలో మీడియా పాత్ర ప్రధాన భూమిక పోషించవలసి ఉంటుందన్నారు. ఎన్నికల కమిషన్ నియమ నిబంధనలు పాటించే విధంగా మీడియా ప్రతినిధులు ప్రవర్తించాలన్నారు. జిల్లా యంత్రాంగం తరపున ఎన్నికలకు సంబంధించిన విష యాల్లో సమన్వయ సహకారాలు ఉంటాయన్నారు.ఎన్నికల సమ యంలో మీడియా పాత్ర పై వివిధ అంశాలను తెలియజేసే విధంగా నేడు ప్రత్యేకంగా శిక్షణ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాలో ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్,ఎస్పీ నేతృత్వంలో జిల్లా యంత్రాం గం అన్ని చర్యలు చేపట్టామని తెలిపారు. రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య ఎన్నికలని ప్రజలు పారదర్శకంగా, స్వచ్ఛందంగా ప్రశాంత వాతావ రణంలో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించేలా ఓటర్లను చైతన్య పరచడంలో మీడియా ప్రతినిధులు చురుకైన భూమిక పోషిం చాలని సూచించారు. ఏదైనా వార్తను ప్రచురించే ముందు వాస్తవ విషయాలను సరిచూసుకొని ప్రచురించాలని పాత్రికేయులను కోరారు. ఎన్నికల నామినేషన్ విడుదల నుంచి ఎన్నికల ఫలితాలు వెలువడే దాకా మీడియా ప్రతినిధులు తీసుకోవలసిన జాగ్రత్తల గురించి తెలిపారు. రాజకీయ పార్టీలకు అతీతంగా ఉండాలని, ఎన్నికల సమయంలో ఆయా పోలింగ్ కేంద్రాలలో మీడియా ప్రతినిధుల పరిమితి ప్రవేశం, అక్రమంగా తరలిస్తున్న డబ్బు,మద్యం పై నిఘా , జిల్లాకు సరిహద్దు రవాణా చెక్ పోస్ట్ ల పనితీరు, పోలీసు భద్రతా చర్యలు తదితర అంశాలపై పాత్రికేయుల అనుమానాలను డిఆర్ఓ నివృత్తి చేశారు.ఎన్నికల పరిశీలకులు, వ్యయ పరిశీలకులు లాగానే మీడియా కూడా ఎన్నికల ప్రక్రియలో బాధ్యత ఉంటుందన్నారు. రాజకీయ ప్రకటనలు సోషల్ మీడియా,బల్క్ ఎస్ఎంఎస్ లు, వాయిస్ మెసేజ్ లు, సినిమా హాల్ లో వ్యక్తిగత ప్రకటనలు, ఈ పేపర్లు, రేడియోలలో ముందుగా ఎంసిఎం సి ద్వారా (మీడియా సర్టిఫికేషన్ మానిటరింగ్ కమిటీ) ఆమోదం తర్వాతనే వాటిని ప్రచురించాలన్నారు. అంతకు ముందు ఎంసి ఎంసి అండ్ పెయిడ్ న్యూస్, ప్రీ సర్టిఫికేషన్ ఆఫ్ అడ్వర్టైజ్మెంట్ ఎక్స్టెన్షన్స్, రోల్ అండ్ రెస్పాన్సిబు లిటీస్, మీడియా ఎలక్షన్స్ పర్సెప్షన్ మేనేజ్మెంట్, సాధారణ నిబంధన లు, కమ్యూనికేషన్ స్ట్రాటజీ, మీడియా సెల్ పనితీరు తదితర అంశాల పై మీడియా ప్రతినిధులకు శిక్షణలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ కొండయ్య, డిఐ పిఆర్ఓ వేలాయుధం,ఎన్నికల విభాగం డిప్యూటీ తాసిల్దార్ మైనుద్దీన్ , డిఐఈ ఇంజనీరింగ్ విభాగం రామాంజనేయులు, ఏపీఆర్వో ఫక్రుద్దీన్ పలువురు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.



## విద్యార్థులకు ట్యాబ్లు పంపిణీ

నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని ఎపి మోడల్ స్కూల్ లో 8వతరగతి విద్యా ర్థులకు ట్యాబ్ లు గురువారం ప్రిన్సిపాల్ రాణా ప్రతాప్ పంపిణీ చేశారు. పంపిణీ కి ముఖ్య అతిథిగా ఎంపీపీ రమణా రెడ్డి విచ్చేసి విద్యార్థులుకు అందించారు. వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విద్యారంగంకు పెద్దపీ ట వేసారని, కుల, మత, పార్టీ బేధాలు లేకుండా ప్రతి ఒక్కరికీ పథకాలు అందిస్తున్న ఘనత మన జగనన్నకే చెల్లుతుందనీ, అమ్మఒడి, జగనన్న విద్యా కానుక, దీవెన లాంటి పథకాలు అంది స్తూ అండగా ఉన్నార న్నారు. కార్యక్ర మంలో వైస్ ఎంపీపీ నారాయ ణ స్వామి, సింగల్ విండో ప్రెసిడెంట్ జయచంద్రా రెడ్డి, సింగల్ విండో డైరెక్టర్ ఆదిమూర్తి, మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ నాగ భూషణ, శ్రినివాసులు తదితరులు పాల్గొన్నారు.

## చలో అమరావతి వికలాంగుల మహాగర్జనకు లక్షలాదిగా కదలిరండి

### – విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపు

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: ఈ నెల9వ తేదీన చలో అమరావతి వికలాంగుల మహాగర్జనకు లక్షలాదిగా తరలివచ్చి విజయవంతం చేయలని విహెచ్పిఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి పెద్దన్న పిలుపునిచ్చారు. గురువారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ వికలాంగులకు ఆంధ్రప్రదేశ్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం రూ .6,000 పింఛన్ పెంచాలని, రాజకీయ రిజర్వేషన్ కల్పించాలని కోరారు. వికలాంగుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నప్పటికీ. ఏపీ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగుల పట్ల నిర్లక్ష్యం చేస్తున్నందున లక్షలాది మంది వికలాంగులతో మా గర్జన నిర్వహించి వికలాంగుల డిమాండ్లను పరిష్కరించుకుంటామని తెలిపారు.



## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన రజక సంఘం అధ్యక్షులు



తనకల్లు, మేజర్ న్యూస్ : ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన వెంకటరమణ కుటుంబాన్ని గురువారం రజ క సంఘం మండల అధ్యక్షుడు మీరాశి వేమనారాయణతో పాటు మండల తెలుగుదేశం పార్టీ నాయ కులు పరామర్శిం చారు. తెలుగుదేశం పార్టీ ఈ కుటుంబానికి అండగా ఉంటుందన్నారు. అనంతరం 10 వేల రూపాయలు ఆర్థి క సహాయం అందించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల కన్వీనర్ కేవీ రమణ, బీసీ నాయకులు సోం పాలెం నాగభూషణ, తెదేపా మండల ప్రధా న కార్యదర్శి నాగేం ద్రప్రసాద్, వార్డ్ నెంబర్ తిరుపల్లి దామోదర్, గోపీనాథ్ ,మైనార్టీ నాయకులు ఉస్తినిపల్లి రెడ్డి ఖాన్, జియా వుల్లా, ఫక్కీర్ సాబ్, తెలుగు యువత ప్రధాన కార్యదర్శులు వాల్మీకి అశోక్, పులి మహేష్, సిద్దు, తెదేపా యువ నాయకుడు ప్రసాద్ రెడ్డి, ఎస్సీ నాయకులు ఓబులేసు, నారాయణ స్వామి, రవి, హనుమంతు, రమణ, వెంకటేష్, వెంగళప్ప, మల్లయ్య, జన సైనికులు నవీన్, హర్షద్, పృధ్వి, నిరంజన్ తదితరులు పాల్గొన్నారు.

## జంబు లింగేశ్వర ఆలయానికి మైక్ సెట్ వితరణ

తనకల్లు, మేజర్ న్యూస్ :మండల పరిధిలోని బాలసముద్రం గ్రామం లో వెలసిన జంబు లింగేశ్వర స్వామి ఆల యానికి గురువారం ప్రముఖ పారిశ్రామిక వేత్త, వైయస్సార్సీపీ నాయకుడు ఎంజి రెడ్డి మైక్ సెట్ ను అంద జేశారు. మహా శివరా త్రి పండుగను పురస్క రించుకుని ఆలయానికి అవసరమైన మైక్ సెట్ ను అందజేయాలని భక్తులు, గ్రామస్తులు ఎంజి రెడ్డిని కోరారు. దీంతో ఆయన రూ. 50 వేలు విలువ చేసే మైక్ సెట్ ను అందజే శారు. గతంలోనూ ఆల యాభివృద్ధి కోసం ఎంజీ రెడ్డి రూ.40 వేలు ఆలయానికి విరాళం అందజేసినట్లు ఆలయ కమిటీ సభ్యు లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంజీ రెడ్డి టిమ్ సభ్యులు వినోద్ కుమార్ , సమ రసింహరెడ్డి , వైఎస్ ఆర్సిపి నాయకులు శిద్దారెడ్డి, బాబాఫక్రు ద్దీన్, రహమతుల్లా, అయూబ్, ముబారక్, పూల శీన, చంద్ర, వెంకటరమణ, పెద్దన్న పాల్గొన్నారు.



# ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం

## – సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్



**పుట్టపర్తి మేజర్ న్యూస్:** ఎన్నికల్లో విధులు నిర్వహించే సిబ్బందికి పోస్టల్ బ్యాలెట్ సదుపాయం కల్పించడం జరుగుతుందని జిల్లా సంయుక్త కలెక్టర్ అభిషేక్ కుమార్ పేర్కొన్నారు. గురువారం కలెక్టర్ కార్యాలయంలో సాధారణ ఎన్నికలు– 2024 జిల్లా స్థాయి మరియు అసెంబ్లీ స్థాయి మాస్టర్ ట్రైనర్లకు జరిగిన శిక్షణ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ మరో కొన్ని రోజుల్లోనే ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానున్న నేపథ్యంలో.. ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలో ఎన్నికలను సజావుగా, ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ప్రతి అధికారి సంసిద్ధం కావాలన్నారు. రాష్ట్ర ఎన్నికల సంఘం సాధారణ ఎన్నికల నిర్వహణను అత్యంత ప్రాధాన్యతతో, పారదర్శకంగా నిర్వహించేందుకు చర్యలు చేపడుతోందన్నారు. ఎన్నికల విధులకు హాజరయ్యే అధికారులు, సిబ్బంది పాత్ర అత్యంత కీలకమైనదన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని తూచా తప్పక పాటించాలన్నారు. ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంటూ వచ్చిన ఫిర్యాదులపై వెంటనే స్పందిస్తూ.. పారదర్శక ఎన్నికల నిర్వహణలో కీలక పాత్ర పోషించాలన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చిన 24 గంటలలోనే పార్టీలకు సంబంధించిన గుర్తులు, రాజకీయ పార్టీల నేపథ్యం ఉన్న పర్సన్స్ కు సంబందించిన ఫోటోలను ఆయా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రైవేటు, పబ్లిక్ ప్రదేశాలలో పూర్తిగా తొలగించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో రిటర్నింగ్, సహాయ రిటర్నింగ్ అధికారులు ప్రతి అంశాన్ని సూక్ష్మ దృష్టితో పరిశీలిస్తూ చిత్తశుద్ధితో భాధ్యతాయుతంగా నిర్వహించేలా చర్యలు చేపట్టాలని సూచించారు. మాస్టర్ ట్రైనర్లు పోలింగ్ అధికారులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. జిల్లాలో అన్ని పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతులను ఏర్పాటు చేయడం జరిగిందని, ఎక్కువ మంది ఓటర్లు ఉన్న చోట ఓటర్ల కోసం క్యూ నిర్వహణ, షేడ్స్ ఏర్పాటు, తాగునీటి వసతులను కల్పించడం జరుగుతుందని తెలిపారు. వికలాంగులకు, వృద్ధులకు, పోలింగ్ స్టేషన్ కు రాలేని వారి కోసం ప్రత్యేక రవాణా ఏర్పాట్లను చేయడానికి చర్యలు చేపట్టుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఓటు వేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పోస్టల్ బాలట్ ను సర్వీస్ ఓటర్ల కు, ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు,అత్యవసర సర్వీసులలో ఉన్న వారికీ , హెూం ఓటింగు ను 85 ఏళ్ళు దాటిన వారికీ, 40 శాతం పై బడిన దివ్యాంగులకు, కోవిడ్ బారిన పడిన వారికీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. అయితే ఓటర్లు అందుకు తగ్గ ప్రూఫ్ లను సబ్మిట్ చేయ్యాలని , ఆర్వో నిర్ధారణ చేసుకున్న తదుపరి మాత్రమే వారికి ఓటింగ్ కి అవకాశం ఉంటుందన్నారు. ఓటర్లుగా నమోదు చేసుకొనుటకు,ఫిర్యాదులకు, ఎన్నికల ఫలితాల కోసం, అభ్యర్థుల సమాచారం తెలుసు కొనుటకు, ఎన్నికలకు సంబంధించిన ఇతర సమాచారం కోసం ఓటర్ హెల్ప్ లైన్ యాప్ ను ఎన్నికల కమిషన్ రూపొందించి నట్లు తెలిపారు. ఈ యాప్ ఎన్నికల కోడ్ వచ్చిన దగ్గరనుండి పని చేస్తుందని, దీని ద్వారా మోడల్ కోడ్ ఉల్లంఘనపై ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఉల్లంఘనపై లైవ్ ఫోటోలు, వీడియోలు పెట్టి ఫిర్యాదు చేయవచ్చని, ఎన్నికల ఫిర్యాదుల కోసం 1950 కాల్ సెంటర్ ను కూడా ఏర్పాటు చేయడం జరుగుతుందని, కాల్ చేసి ఎన్నికల సమాచారాన్ని, ఓటరు సమాచారాన్ని తెలుసుకోవచ్చునన్నారు. పోలింగ్ కేంద్రానికి దివ్యాం గులకు వారి అభ్యర్థులు మేరకు ఓటు వినియోగించుకు నేందుకు ఫారం 12 డి అందిస్తామన్నారు. అనంతరం ఈవీఎం, బియు, సియు, వివి ప్యాట్లతో పాటు పలు అంశాలపై సమీక్షించారు. ఈ కార్యక్ర మంలో ఆర్డీవోలు పుట్టపర్తి భాగ్యరేఖ,కదిరి వంశీకృష్ణ, ధర్మవరం వెంకట శివ సాయి రెడ్డి, జిల్లాలోని నియోజకవర్గాల సహా ఎన్నికల అధికారులు, మాస్టర్ ట్రైనర్ సూర్యనారాయణ పాల్గొన్నారు.

# వైయస్సార్సీపీలో వరుస కట్టిన చేరికలు

**– టీడీపీకి షాక్... 21 కుటుంబాలు వైసీపీలో చేరిక**

**– మెట్టు గోవిందరెడ్డికి పెరుగుతున్న ఆదరణ – పార్టీ శ్రేణుల్లో ఉరకలు వేస్తున్న ఉత్సాహం**

**– రానున్న ఎన్నికల్లో రాయదుర్గంపై వైఎస్ఆర్సిపి జెండాను ఎగరేస్తామంటూ ధీమా**



**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్:** రాయదుర్గంలో వై.యస్.ఆర్ సీపీ లోకి వరుసకట్టిన చేరికలు వైసిపి లోకి మొత్తం 21 కుటుంబాలు టిడిపి నాయకులు, కార్యకర్తలు. ఇదీ ఇలా ఉంటే రాయదుర్గం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డికి రోజురోజుకి పెరుగుతున్న ఆదరణ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి పరిపాలన పట్ల ఆకర్షితులై గురువారం రాయదుర్గం మండలం పల్లేపల్లి గ్రామం లో పి వాసుదేవ రెడ్డి ఆధ్వర్యంలో టిడిపి నుండి భారీగా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకోవడం జరిగిందన్నారు. వాసుదేవ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి, జి కిష్టప్ప, జీ బ్రహ్మయ్య, గంగాధర, సవరాప్ప ,ఈశ్వర్ వన్నూరు స్వామి, రాజు రెడ్డి జి , ఉపేందర్ రెడ్డి , జి ఈరుగడ్డ , గొల్ల మండప ,గొల్ల వీరేష్ , జి చిన్న నాగ, హెచ్ నాగరాజు, గంజయ్యా, చౌడప్ప, గొల్ల జాని, నింగప్ప ,గొల్ల నాగప్ప ,ఈరగిడ్డప్ప నెట్టి సోమశేఖర్ ,ఈరనాగ 21 కుటుంబాలు వారికి రాయదుర్గం ఎమ్మెల్యే అభ్యర్థి మెట్టు గోవింద రెడ్డి , వైసీపీ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెట్టు గోవింద రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాయదుర్గంలో వైకాపా జెండా రెపరెపలాడుతుందని ధీమా వ్యక్తం చేశారు. ప్రతి ఒక్క కార్యకర్త పార్టీ కోసం సైనికుల్లా పని చేయాలన్నారు. తన విజయానికి ప్రతి ఒక్కరు సహకరించాలని కోరారు.

## ప్రభుత్వ ఆర్ట్స్ కళాశాలలో రక్తదాన శిబిరం



**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** నగరంలోని ఆర్ట్స్ కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ గురువారం రక్తదాన శిబిరం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ దివాకర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ స్వచ్ఛంద రక్తదానం కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులకు ఆయన అభినందనలు తెలిపారు. రెడ్ క్రాస్ కోఆర్డినేటర్ గిరిధర్ మాట్లాడుతూ ఇలాంటి స్వచ్ఛంద కార్యక్రమాలలో పాల్గొనడం వల్ల సమాజానికి సేవ చేసిన వారు అవుతామని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ డాలక్ష్మీ ప్రసాద్, డా. శంకర్ గౌడ్ , అధ్యాపకులు వెంకటనారాయణ, జి ఎల్ ఎన్ ప్రసాద్, ఎన్నెసీ ఆఫీసర్ శ్రీనివాసులు రక్తదానం చేశారు. ఆర్ష కళాశాల తరపున 52 యూనిట్ల రక్తాన్ని సేకరించారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎన్ఎస్ఎస్ ఆఫీసర్లు, పాల్గొన్నారు.

## సమిష్టి కృషితోనే విజయ బావుటా..

**– శింగనమల వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త ఎం. వీరాంజనేయులు**



గార్లదిన్నె మేజర్ న్యూస్ : మండల పరిధిలోని బూదేడు, ఎర్రగుంట్ల, ముకుందాపురం గ్రామాల్లో ఆయన పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ వెళ్ళి ప్రజలను పలకరిస్తూ, యోగక్షేమాలు తెలుసుకుంటూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అని ఆరా తీశారు. సంక్షేమ పథకాలు కొనసాగాలంటే వైఎస్ఆర్ సీపీ ‘ ఫ్యాన్’ గుర్తుకు ఓటు వేసి మళ్ళీ సీఎం గా వైఎస్ జగనన్ననే ఎన్నుకోవాలని ప్రజలను అభ్యర్థించారు. ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలతో ప్రజలు సంతోషంగా ఉన్నారన్నారు. జగనన్న ఆశయాలను ఆదర్శంగా తీసుకొని పార్టీ బలోపేతానికి ప్రజల అభ్యున్నతికి తోడ్పాటు అవుతానన్నారు. నాయకులను కార్యకర్తలను సమన్వయం చేసుకుంటూ అండగా ఉంటానన్నారు. ప్రభుత్వం అందించిన సంక్షేమం అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లాలని కోరారు. సంక్షేమ సారథి జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రిని చేసే విధంగా అందరం కృషి చేయాలన్నారు. రానున్న ఎన్నికలని ప్రతిష్టాత్మకంగా తీసుకొని ముందుకు సాగాలని వీరాంజనేయులు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సిబ్బందిపై బెదిరింపులు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు

**– జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత**



అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: జనసేన అధినేత పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సిబ్బంది పై వైసీపీ ప్రభుత్వం పోలీసులు ద్వారా తనిఖీలు చేయించి బెదిరింపులకు పాల్పడం ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని జనసేన పార్టీ రాయలసీమ రీజినల్ ఉమెన్ కో–ఆర్డినేటర్ పెండ్యాల శ్రీలత అన్నారు. గురువారం ఆమె మహిళలతో మాటామంతి కార్యక్రమంలో భాగంగా 47వ రోజు అనంతపురం అర్బన్ నియోజకవర్గం లోని స్థానిక 27వ డివిజన్ పర్యటించి స్థానిక మహిళలతో మమేకమై నివిజన్ సమస్యలు తెలుసుకున్నారు.. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వైకాపా ప్రభుత్వ పాలన కాలంలో పోలిస్ వ్యవస్త జగన్ రెడ్డి కనుసన్నల్లో నడుస్తూ వైకాపా కి బీ టీమ్ గా వ్యవహరిస్తుందని అందుకు నిదర్శనమే నీన్నటిరోజు అర్ధరాత్రి జనసేన పార్టీ మంగళగిరి కేంద్ర కార్యాలయంలో పవన్ కళ్యాణ్ వ్యక్తిగత సిబ్బంది జనసేన మీడియా సిబ్బంది నివసించే గదులలోకి వెళ్లి అక్కడ ఉన్న వాచ్ మెన్ ను పోలీస్ లు గన్నుతో బెదిరించి అందరినీ భ్రయాభ్రాంతులకు గురిచేసి వారి గదులలోకి వెళ్లి ఎటువంటి ఆధారాలు చూపకుండా తనిఖీలు చేయడం ఎంతవరకు సబబు కాదని ఈ సంఘటనను మేము తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ డివిజన్ నాయకుడు తాతయ్య ,నగర ప్రధాన కార్యదర్షి పెండ్యాల చక్రపాణి,వీర మహిళలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాఘవేంద్ర ఫార్మసీ కళాశాలపై చర్యలు చేపట్టాలి..

అనంతపురం రూరల్ మేజర్ న్యూస్: విద్యార్థుల నుంచి అక్రమ ఫీజులు వసూలు చేస్తున్న రాఘవేంద్ర ఫార్మసీ కళాశాలపై చర్యలు తీసుకోవాలని జేఎన్టీయూ విసికి ఏఐఎస్ ఏ రాష్ట్ర అధ్యక్షులు వేమన గురువారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వేమన మాట్లాడుతూ జెఎన్టియు యూనివర్సిటీలో ఫార్మసీ విద్యార్థులకు హాస్టల్ వసతి కల్పించేలా చూడాలన్నారు. రాఘవేంద్ర ఫార్మసి కళాశాలలో ప్రభుత్వాన్ని నిబంధనలకు విరుద్ధంగా విద్యార్థుల నుంచి అక్రమ ఫీజులను వసూలు చేస్తూ విద్యార్థులపై ఫీజులు భారాన్ని మోపడం జరుగుతుందన్నారు. కళాశాల యాజమాన్యం యూనివర్సిటీ డెవలప్మెంట్ ఫండ్ అంటూ పేరు చెప్పి విద్యార్థుల నుంచి అదనపు ఫీజులను వసూలు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా కళాశాల యాజమాన్యం నిబంధనలకు విరుద్ధంగా ఫీజులు వసూలు చేస్తున్న విషయాన్ని గత సంవత్సరం నుంచి విద్యార్థి సంఘాలుగా కళాశాల యాజమాన్యంపై ఫిర్యాదు చేస్తున్న పట్టించుకోలేదన్నారు. విసి స్పందిస్తూ కచ్చితంగా కళాశాలను ప్రత్యక్షంగా పరిశీలిస్తానంటూ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఐసా నాయకులు రాజు నాయక్ , పాల్గొన్నారు.



# మడకశిర, పెనుకొండ శంఖారావం దృశ్యాలు





# ప్రతి కార్యకర్తకు తెలుగుదేశం పార్టీ అండగా ఉంటుంది

## నారా భువనేశ్వరి

**అనంతపురం బ్యూరో, మేజర్ న్యూస్ :** తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు పూర్తిగా అండగా నిలుస్తుందని మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సతీమణి నారా భువనేశ్వరి తెలియజేశారు. అనంతపురం జిల్లాలో గురువారం రెండవ రోజు పర్యటన కొనసాగింది. నిజం గెలవాలి కార్యక్రమం ద్వారా అక్రమ అరెస్టు నేపథ్యంలో మృతి చెందిన ప్రతి కుటుంబాన్ని పరామర్శించడమే లక్ష్యంగా నారా భువనేశ్వరి అన్ని జిల్లాలు పర్యటిస్తున్నారు. జిల్లా కేంద్రం నుంచి గుంతకల్లు నియోజకవర్గం పరిధిలోని గుత్తి మండలం లో ఆమెకు పార్టీ శ్రేణులు కార్యకర్తలు అభిమానులు ఘన స్వాగతం పలికారు. ఆమెకు అపూర్వ స్వాగతం లభించింది. అనంతరం గుత్తి మండల పరిధిలోని బేతాపల్లి గ్రామంలో జయమ్మ కుటుంబ సభ్యులను ఆమె ఓదార్చారు. నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్ట్ నేపథ్యంలో ఆమె మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. వారికి పార్టీ అండగా నిలుస్తుందని మూడు లక్షల చెక్కును అందజేశారు.

గుత్తి మండలంలోని ధర్మాపురం గ్రామానికి చెందిన ఆంజనేయులు చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక గత ఏడాది సెప్టెంబర్ 9న మృతి చెందారు. దీంతో వారి కుటుంబానికి అండగా నిలవాలని ఉద్దేశంతో గురువారం గ్రామానికి చేరుకొని ఆంజనేయులు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి కుటుంబ సభ్యులకు మూడు లక్షల చెక్కును అందజేశారు. పార్టీ శ్రేణులలో కొత్త ఉత్సాహాన్ని నింపేందుకు పార్టీ బలోపేతమే లక్ష్యంగా పార్టీని నమ్ముకున్న కార్యకర్తలను అండగా నిలిచేందుకు ఎప్పుడు ముందు ఉంటుందని ఆమె స్పష్టం చేశారు.











ఏ ఒక్కరైతు నష్టపోకూడదు...

# అదే సీఎం జగన్ విధానం

**రైతు బాగుంటే దేశం బాగుంటుందని నమ్మే వ్యక్తి జగన్**
**- ఉరవకొండ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వరరెడ్డి**

**రాకెట్లలో ఇన్పుట్ సబ్సిడీ పొందిన రైతులు సంబరాలు**

**ముఖ్యమంత్రి జగన్ చిత్రపటానికి క్షిరాభిషేకం**



**ఉరవకొండ, మేజర్ న్యూస్ :** తన ప్రభుత్వంలో ప్రకృతి వైపరీత్యాలు, ఇతర కారణాల వల్ల ఏ ఒక్క రైతు నష్టపోకూడదనేది ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి విధానమని అందుకే రైతులకు మేలు చేసేందుకు అత్యధిక ప్రాధాన్యత ఇస్తారని ఉరవకొండ వైస్సార్సీపీ సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి అన్నారు. రైతుల ఖాతాల్లో పంటనష్ట పరిహారం (ఇన్పుట్ సబ్సిడీ) జమ కావడంతో గురువారం ఉరవకొండ మండలం రాకెట్ల గ్రామంలో రైతులు సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి మాజీ ఎమ్మెల్యే విశ్వేశ్వరరెడ్డి, ఎంపీపీ నరసింహులు, వైస్ ఎంపీపీ శ్రీనాత్ రెడ్డి, కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ తేజోనాథ్, పెన్నహోబిలం మాజీ చైర్మన్ ఆశోక్ కుమార్, రైతులతో కలిసి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి క్షిరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విశ్వేశ్వరరెడ్డి మాట్లాడుతూ 2023 ఖరీఫ్ లో వర్షాభావంతో నష్టపోయిన రైతులను ఆదుకోవాలని సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం ఈ ఏడాది 1294 కోట్ల రూపాయలు ఇన్పుట్ సబ్సిడీ రైతుల ఖాతాల్లో జమ చేసింది అన్నారు. ఇందులో ఉమ్మడి అనంతపురం జిల్లాకు 356 కోట్లు మంజూరు కాగా, ఉరవకొండ నియోజకవర్గం 35 కోర్టు మంజూరైనట్లు వెల్లడించారు. రాకెట్ల గ్రామానికి 547 మందికి 1 కోటి 23 లక్షలు మంజూరు ఐయ్యిందన్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారం చేపట్టిన తర్వాత రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారని చెప్పారు. గడిచిన నాలుగేళ్లలో 3500 కోట్ల రూపాయల మేర ఇన్పుట్ సబ్సిడీని రైతుల ఖాతాలో జమ చేశారంటే ఆయనకు రైతులపై ఎంత ప్రేమ ఉందో అర్థం చేసుకోవచ్చున్నారు. రైతు బాగుంటే దేశం బాగుంటుందని నమ్మే వ్యక్తి కాబట్టే రైతన్నలకు ఇంతటి ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో వెంకటేసులు, సర్పంచ్ లు శివమ్మ, వంశీ, శ్రీరాములు, సిద్దార్థ్, ఉరవకొండ ఉప సర్పంచ్ వన్నప్ప, నాయకులు ఆమిద్యాల వెంకటేష్, నాగప్ప, నాగరాజు, సీనా నాయక్, ఈడీగా బాబు, సాలమ్మ, చంద్రా నాయక్, రవి, ఓం ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ సభకు వచ్చి అనంతలోకాలకు వెళ్లిన తమ్ముడు

**సభకు వచ్చి తిరుగుపయనై వెళ్లుతు మృత్యువడి చేరిన తమ్ముడు**

**మడకశిర మేజర్ న్యూస్ :** తన అభిమాన ఆత్మీయ పార్టీ అధినేత చంద్రబాబు తనయుడు ఆ పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ హాజరైన శంఖారావం సభలో పాల్లోని తిరిగి స్వగ్రామం కు వెళ్తున్న కార్యకర్తకు రోడ్డు ప్రమాదంలో మృత్యువు కబలించింది. వివరాల్లోకి వెళ్ళితే మడకశిర నగర పంచాయతి పరిధిలో త్వరలో ఎన్నికలు జరుగనున్న వేళ టిడిపి పార్టీ వివిధ పేర్లతో ప్రచార కార్యక్రమా లను సభల పేరిట నిర్వహి స్తున్న విషయం విధితమే. ఇందులో భాగంగానే గురువారం మడకశిర నగర పంచాయితి పరిధిలోని చీపులేటి గ్రామ పరీసరాల్లో శంఖారావ కార్యక్రమాన్ని నియోజకర్గ ఉమ్మడి పార్టీల అభ్యర్థి డాక్టరు సునీల్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించిన సభకు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ఆథిత్య0 వహించారు. తమ పార్టీ ఆరాధ్య దేవుడు అధినేత చంద్రబాబు తనయుడు నారా లోకేష్ హజరు అవుతున్న తరుణంలో మండల పరిధిలోని బి రాయపురం గ్రామానికి చెందిన పూజారి లక్ష్మీకాంత్ (46) సభకు హాజరై స్వగ్రామం కు బయలు దేరాడు. ఈనేపత్యంలోనే మండల పరిధిలోని సభా ప్రాంతం నుండి వేరొకరి సహాయంతో అయ్యవారి పల్లికి చేరుకొని స్వగ్రామం కు నడక మార్గం ద్వారా వెళ్తున్న సమయంలో అనుకోకుండా రోడ్డు ప్రమాదం రూపంలో యాదృక్షికంగా బొలెరో వాహనం రూపంలో ఢీ కొట్టడంతో లక్ష్మీకాంత్ అక్కడికక్కడే మరణించాడు. ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు పోలీసుల ధర్యాప్తులో తెలాల్సింది.



# వాలంటీర్లు పార్టీ ప్రచారం చేస్తే అడ్డుకుంటాం

**- సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు**

**అనంతపురం రూరల్ మేజర్ న్యూస్:** ఐదు సంవత్సరాలు కాలంలో 1,0 48 కోట్ల రూపాయలతో అనంత అభివృద్ధి ముందుకు వెళ్తామని చెప్పి అభివృద్ధి శూన్యంతో ప్రజల వద్దకు వెళ్లి ఓటు వేయండి అని అడగడం సిగ్గుచేటని సిపిఐ నగర కార్యదర్శి శ్రీరాములు పేర్కొన్నారు. గురువారం స్థానిక పార్టీ కార్యాలయంలో నగర సమితి ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత 20 రోజుల కాలంలో గత ప్రభుత్వం ఏపీ ఎఫ్డిడి పైప్ లైన్ 140 కోట్ల ఖర్చు పెట్టి 35 డివిజన్లకు మంచినీళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. ఈ ఐదు సంవత్సరాల కాలంలో 18 డివిజన్లకు ఏపీ ఎం డి పి పైప్ లైన్ వేసే గతి లేదన్నారు. సొంత పార్టీ కార్యకర్తలే మంచినీటి కోసం మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేయడం జరిగిందన్నారు. ప్రజల వద్ద నుంచి ఇంటి పన్ను,నీటి పన్నుల పైన వడ్డీలు వేసి వసూలు చేస్తూ ప్రజలకు సకాలంలో మంచి నీటి సౌకర్యం కల్పించకపోవడాన్ని ఖండిస్తున్నామన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి కుంటుపడిందన్నారు. డంపింగ్ యాడ్ రూ.21 కోట్ల రూపాయలు ఖర్చుపెట్టి ప్రైవేట్ కాంట్రాక్టర్ వాళ్లకు సరైన సమయంలో డబ్బులు ఇవ్వకపోవడం తో ఎక్కడికక్కడ నిలబడిపోయిందన్నారు. అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంతలో ప్రభుత్వ స్థలాలను కబ్జాదారులకు మద్దతు పలుకుతు న్నారన్నారు. కబ్జాదారులపై మున్సిపల్ కమిషనర్ దృష్టి పెట్టాలని ఒక నివేదిక ఇవ్వడం జరిగిందన్నారు. ఈ విషయంపై కమిషనర్ చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామన్నారు. ఈ సమావేశంలో నగర సహాయ కార్యదర్శులు అలీ పీరా, రమణ తదితరులు పాల్గొన్నారు.





## ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందించాం...

**– మళ్ళీ వైసిపి దే అధికారం..**

**– ఇంటింటా ప్రచార కార్యక్రమంలో వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్**

కదిరి, మేజర్ న్యూస్ : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అమలు చేసిన నవర త్నాలు ప్రతి కుటుం బానికి చేరాయని.. వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్ ఆర్సిపి అధి కారం చేపడుతుం దని.. కదిరిలో సైతం వైసీపీ జెండాను ఎగు రవేస్తామని వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి. ఎస్.మక్బుల్ అహ్మద్ పేర్కొన్నారు. గురు వారం పట్టణంలోని 21 వార్డులో ఎమ్మెల్యే అభ్యర్థి బిఎస్ మక్బుల్ అహ్మద్ ఇంటింటా ప్రచారాన్ని నిర్వహిం చారు. ప్రచార కార్య క్రమంలో ఇంటింటా పర్యటిస్తూ.. ఎన్నికల్లో వైసిపి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్ల ను బిఎస్ మక్బూల్ అహ్మద్ కోరారు. ప్రచా ర కార్యక్రమంలో పాల్గొ న్న బిఎస్ మక్బూల్ అహ్మద్ కి ప్రజల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభిస్తోంది. ముఖ్యమంత్రి జగన్మో హన్ రెడ్డి రాష్ట్రంలో సంక్షేమ విప్లవం తీసు కొచ్చారని, ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణలు అవాస్తవాలను.. మళ్లీ వైసీపీ దే గెలుపంటూ పేర్కొన్నారు. సంక్షేమ పథకా లు ఇలాగే కొనసాగా లంటే మళ్ళీ జగన్మో హన్ రెడ్డి ముఖ్య మంత్రి కావాల్సిన అవసరం ఉందన్నారు. ఫ్యాన్ ఎప్పుడు చల్లగా ఉంటుందని.. ప్రజలు కూడా ఇదే సత్యాన్ని నమ్ముతున్నారని తెలిపారు. కార్యక్ర మంలో రాష్ట్ర సీఈసీ సభ్యులు పూల శ్రీనివాసులు రెడ్డి, పట్టణ అధ్యక్షుడు కొలిమి జిలాన్, వైసిపి నాయకులు పరికి సాదిక్, ఇతర వైసీపీ నాయకులు, కౌన్సి లర్లు, కార్యకర్తలు పాల్గొన్న వారిలో ఉన్నారు.

## కూలడానికి సిద్ధమైన విద్యుత్ స్తంభం

**– భయాందోళన వ్యక్తం చేస్తున్న రెండు గ్రామాల ప్రజలు**

**– పట్టించుకోని విద్యుత్ శాఖ అధికారులు**



నల్లచెరువు, మేజర్ న్యూస్ : మండల పరిధిలోని రాట్నాలపల్లి నుండి బొమ్మిరెడ్డి పల్లికి వెళ్లే మార్గంలో విద్యుత్ స్తంభం ఓవైపుకు వరిగిపోయింది. ప్రస్తుతం ఆ రెండు గ్రామాల మధ్య రోడ్డు వేస్తున్నారు. వరిగిపోయిన విద్యుత్ స్తంభం ఎప్పుడు కూలిపోతుందోనని గ్రామాల వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోడ్డుపై వెళ్తున్న సమయంలో విద్యుత్ స్తంభం కూలి వైర్లు తమపై పడి .. జరగరాని సంఘటన చోటు చేసుకుంటే బాధ్యులు ఎవరని గ్రామాల ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఇదే సమస్యపై సర్పంచ్ దాసరి శ్రీనాథ్ రెడ్డి విద్యుత్ అధికారులకు తెలిపిన వారు స్పందించలేదని సర్పంచ్ సైతం వాపోతున్న విధానం కొనసాగుతోంది. విద్యుత్ శాఖ అధికా రులు నిర్లక్ష్యం కారణం గా ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నట్లు సర్పంచ్ వాపోయారు. సమస్య ఇలాగే ఉంటే మండల కేంద్రంలో ఆందోళన కార్యక్రమం చేపడతా మని కొమ్మిరెడ్డిపల్లి వాసులు పేర్కొన్నారు. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యాన్ని విద్యుత్ స్తంభం కూలిపోకుండా చర్యలు చేపట్టాలని రెండు గ్రామాల ప్రజలతో పాటు సర్పంచ్ డిమాండ్ చేస్తున్నారు.

## ప్రజల్లో భరోసా కల్పించేందుకు ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ





**– జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్**

అనంతపురం క్రైం, మేజర్ న్యూస్ : త్వరలో రాష్ట్రంలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో శాంతిభద్రతలకు ఎలాంటి విఘాతం కలగకుండా ప్రజలు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు, ప్రజల భద్రతకు భరోసా కల్పించడంలో భాగంగా ఈరోజు జిల్లాలోని తాడిపత్రి, ఉరవకొండ పట్టణాలలో కేంద్ర సాయుధ బలగాలచే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించామని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలియజేశారు. ప్రజలందరూ ఎన్నికలను ప్రశాంతయుతంగా నిర్వహించేందుకు సహకరించాలని, అసాంఘిక శక్తులకు సహకరించవద్దని, శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తుల సమాచారం అందించాలని ప్రజలను ఎస్పీ కోరారు.

### తాడిపత్రిలో ఫ్లాగ్ మార్చ్..

తాడిపత్రి డీఎస్పీ సీఎం గంగయ్య ఆధ్వర్యంలో సబ్ డివిజన్ పోలీసులు మరియు కేంద్ర సాయుధ బలగాలు ఈరోజు ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. తాడిపత్రి అర్బన్ పోలీసు స్టేషన్ నుండీ ప్రారంభమైన ఫ్లాగ్ మార్చ్ పుట్లూరు సర్కిల్, యల్లనూరు సర్కిల్, వాల్మీకి సర్కిల్, ఎన్టీఆర్ సర్కిల్, మార్కెట్ సెంటర్, అంబేద్కర్ సర్కిల్ వరకు కొనసాగి తిరిగి ఆయా కూడళ్లు నుండీ అర్బన్ పోలీసు స్టేషన్ కు చేరుకుంది. ఈ ఫ్లాగ్ మార్చ్ లో కేంద్ర సాయుధ బలగాలకు చెందిన డీఎస్పీ సంతోష్ భట్ ఆధ్వర్యంలో సిబ్బంది మరియు ట్రైనీ డీఎస్పీ హేమంత్ కుమార్, తాడిపత్రి సబ్ డివిజన్ పరిధిలోని సి.ఐ లు, ఎస్సైలు, సిబ్బంది పాల్గొన్నారు.

### ఉరవకొండలో ఫ్లాగ్ మార్చ్ ...

ఉరవకొండ యు.పి.ఎస్ సి.ఐ సురేష్ బాబు, రూరల్ సి.ఐ ప్రవీణ్ కుమార్ ల ఆధ్వర్యంలో కేంద్ర సాయుధ బలగాల అధికారులు, సిబ్బంది ఉరవకొండ పోలీసు స్టేషన్ నుండీ కవాతు ప్రారంభమై ప్రభుత్వ జూనియర్ కళాశాల, టవర్ క్లాక్, గోల్డ్ షాప్ వీధి, రంగా వీధి, కామన్నకట్ట, గాంధీ చౌక్, పాత బళ్లారి రోడ్డు, జైనాభీ దర్గా, పాతపేట, గుంతకల్లు రోడ్డు, గవిమఠం, సివివీ నగర్ ల మీదుగా తిరిగి పోలీసు స్టేషన్ వరకు కొనసాగింది.